


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక :112 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ బుధవారం 25 డిసెంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :112 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA WED 25 DECEMBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## కష్టాలు వచ్చినప్పుడు వ్యక్తిత్వాన్ని అమ్ముకోకూడదు

- కార్యకర్తల సమావేశంలో వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్
- అబద్ధాలు చెప్పలేకపోవడంతోనే ప్రతిపక్షంలో ఉన్నాం
- మోసపూరిత హామీలతో చంద్రబాబు అధికారంలోకి వచ్చారు
- 2027 చివరిలో జమిలి ఎన్నికలు.. మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే





**పెన్ పవర్ డెస్క్:**కష్టాలు అనేవి శాశ్వతం కావు. కష్టాలు వచ్చినప్పుడు వ్యక్తిత్వాన్ని అమ్ముకోకూడదని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మనమందరం కలిసికట్టుగా పని చేయాలి. దేశ చరితలో ఏ ఒక్కరూ చేయని మంచి పనులు చేశామన్నారు. ఎన్నికలకు ముందు అలవి గాని హామీలు ఇచ్చిన చంద్రబాబు.. ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. పులివెందుల పర్యటనలో భాగంగా.. కడప నేతలు, కార్పొరేటర్లతో తాజా పరిణామాలపై ఆయన చర్చించారు. ప్రజలకిచ్చిన మాట మీద నిలబడి, ప్రజల కష్టాలను నా కష్టాలుగా భావించి, ప్రజలకు మంచి చేశాం, ఈ రోజు కూడా ప్రతి ఇంటికీ మనం కాలర్ ఎగరవేసుకుని వెళ్ళగలుగుతాం, ప్రతి ఇంట్లో మనం చెప్పింది చేశామనే మాట ప్రజల నుంచి వినిపిస్తుంది, ప్రజలు సంతోషంగా మీరు చేశారంటున్నారు, అదే టీడీపీ నాయకులు ఎవరైనా ప్రజల దగ్గరకు వెళ్ళి ఎన్నికల సమయంలో చంద్రబాబు చెప్పిన సూపర్ సిక్స్ చేశామని వెళ్ళగలుగుతారా, వాళ్ళు ప్రజల దగ్గరకు వెళ్ళాలంటే భయపడే పరిస్థితి, ఏ ఇంటికి వెళ్లినా చిన్నపిల్లలతో సహా నీకు రూ.15 వేలు, నీకు రూ.15 వేలు అని వారి తల్లులైతే నీకు రూ.18 వేలు, ఆ అమ్మలకు తల్లులు, అత్తలు కనిపిస్తే నీకు రూ.48 వేలు అని, 20 ఏళ్లు దాటిన పిల్లవాడు ఇంట్లో

వివరాలు 2లో..

## అధికారుల జేబులు ఫుల్.. సంస్థకు ఆదాయానికి నిల్..!

చేతివాటంలో నేతలతో పోటీ

అనుమతులు లేకనే ఎన్నో పనులు

శ్రీకాళహస్తి విద్యుత్ శాఖలో అవినీతి లీలలు






**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, డిసెంబర్ 24:** పరిధిదాటిన పనులకు ఆ శాఖ ఉన్నతాధికారుల అనుమతులు తీసుకోవాలి. ఆ పనులకు ఆ శాఖకు నిబంధనల ప్రకారం చెల్లింపులు చేయాలి. తర్వాత కానీ ఆ పనులు చేపట్టే అవకాశం లేదు. కానీ ఆ తంతు లేకుండానే కానించేశారు. సిండికేట్ గా ఏర్పడిన కొంత మంది అధికారులు తమ చేతివాటం ప్రదర్శించారు. నిబంధనలకు తూట్లు పొడిచారు. సామాన్య ప్రజలకు సవాలక్ష అంక్షలు పెట్టిన వారు సంపన్నులకు మాత్రం పచ్చజెండా ఊపేశారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టి తమ జేబులు నింపేసుకున్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో శ్రీకాళహస్తి విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో ఈ అవినీతి లీలలు సాగాయి. నాటి ప్రభుత్వ పాలన వైఫల్యాలను పూర్తిగా సద్వినియోగం చేసుకున్నారు. గత పాలనలో

వివరాలు 2లో..

## ముందే నిర్ణయించారు..

ఎన్‌హెచ్చార్సీ చీఫ్ నియామకంపై కాంగ్రెస్ ఆరోపణలు



- ఎంపిక ప్రక్రియ లోపభూయిష్టంగా ఉందన్న రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే
- పరస్పర సంప్రదింపులు, ఏకాభిప్రాయాన్ని విస్మరించారని మండిపాటు
- అసమ్మతి నోట్‌ను విడుదల చేసిన కాంగ్రెస్ అగ్రనేతలు

**పెన్ పవర్ డెస్క్:**జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్చార్సీ) చైర్మన్, సభ్యుల ఎంపికపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరాలు

వివరాలు 2లో..

## అంబేద్కర్‌ను మానసిక క్షోభకు గురిచేసింది కాంగ్రెస్సే



- అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీయే అవమానించిందన్న బీజేపీ ఎంపీ
- ఎన్నికల్లో ఓడించి పార్లమెంట్‌లో అడుగుపెట్టనీయలేదంటూ ఆరోపణ
- రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడిన ఏపీ బీజేపీ అధ్యక్షురాలు

**పెన్ పవర్ డెస్క్:** కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను అవమానించారని, మంత్రి పదవికి ఆయన రాజీనామా చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై బీజేపీ, హస్తం పార్టీలు పరస్పర విమర్శలు

వివరాలు 2లో..

## సీఎం సూచనల మేరకు నిర్ణయాలు తీసుకున్నాం

- తిరుమల అన్నమయ్య భవన్ లో టీటీడీ పాలకమండలి సమావేశం
- దాదాపు 6 గంటల పాటు సాగిన సమావేశం
- సమావేశం వివరాలను మీడియాకు వివరించిన బీఆర్ నాయుడు

వివరాలు 2లో..



## మేము ఏ కూటమిలో చేరం

- ఎన్డీయే, ఇండియా కూటమికి సమ దూరంలో ఉంటామన్న విజయసాయి
- రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని వ్యాఖ్య
- చంద్రబాబు చేతిలో ప్రజలు నాలుగోసారి మోసపోయారన్న గుడివాడ



**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ ఏ కూటమిలో చేరదని... తమది తటస్థ వైఖరి అని ఆ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారు. ఎన్డీయే, ఇండియా కూటమికి సమ దూరంలో ఉంటామని చెప్పారు. ఏ కూటమిలో చేరే ఆలోచన తమకు లేదని అన్నారు. ప్రాంతీయ పార్టీగా రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని చెప్పారు. జమిలి ఎన్నికలపై తమ పార్టీ అధినేత జగన్ ఆలోచనకు అనుగుణంగా జేపీసీ ఎదుట తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తామని తెలిపారు. ప్రజలపై విద్యుత్ భారాన్ని తగ్గించే వరకు పోరాటం చేస్తామని చెప్పారు.

వివరాలు 2లో..

## అల్లు అర్జున్‌ను... ఆ తర్వాత సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తా

- సినిమా పెద్దలను కూడా కలుస్తానన్న దిల్ రాజు
- సీఎంను మరోసారి కలిసి ఇండస్ట్రీ అభిప్రాయం చెబుతానని వెల్లడి
- ప్రభుత్వానికి, పరిశ్రమకు వారధిలా పని చేస్తానన్న దిల్ రాజు
- రేవతి భర్తకు శాశ్వత ఉపాధి కల్పిస్తామని హామీ




**పెన్ పవర్ డెస్క్:**తాను అల్లు అర్జున్‌ను కలుస్తానని, అలాగే చిత్ర పరిశ్రమ పెద్దలను కూడా కలుస్తానని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, సినీ నిర్మాత దిల్ రాజు అన్నారు. ఆ తర్వాత సీఎంను కలిసి చిత్ర పరిశ్రమ అభిప్రాయం చెబుతానని తెలిపారు. ఈరోజు సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి శ్రీతేజ్ ను

వివరాలు 2లో..

## వర్సిటీలకు వీసీల నియామకంపై దృష్టి సారించిన మంత్రి నారా లోకేశ్



- గత ప్రభుత్వ హయాంలో రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారాయంటూ విమర్శలు
- వర్సిటీల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- కీలక సంస్కరణలకు కృషి

**పెన్ పవర్ డెస్క్:**గత ప్రభుత్వ హయాంలో రాజకీయ పునరావాస కేంద్రాలుగా తయారైనట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న యూనివర్సిటీలను సరస్వతీ నిలయాలుగా మార్చేందుకు కృషి చేస్తున్నామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పలు సందర్భాల్లో చెప్పారు.

వివరాలు 2లో..

## జైల్లో నందిగం సురేశ్ ను ఎలా ఉంచాలనేది నేరుగా సీఎం కుమారుడే ఫోన్ చేసి చెబుతున్నారు

- జైల్లో ఉన్న నందిగం సురేశ్ ను పరామర్శించిన సజ్జల
- నందిగం సురేశ్ కు కనీస సదుపాయాలు కూడా అందించడం లేదని విమర్శ
- వాటర్ బాటిల్ కూడా అనుమతించడం లేదని మండిపాటు

**పెన్ పవర్ డెస్క్:**గుంటూరు జైల్లో ఉన్న వైసీపీ ఎంపీ నందిగం సురేశ్ ను వైసీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పరామర్శించారు. అనంతరం సజ్జల మీడియాతో మాట్లాడుతూ... నందిగం సురేశ్ అక్రమ కేసుల్లో అరెస్ట్ అయి నాలుగు నెలలు అవుతోందని చెప్పారు. ఆధారాలు లేకుండానే కేసులు పెట్టారని విమర్శించారు. కోర్టుల్లో ఉన్న

వివరాలు 2లో..



## వాజ్‌పేయి జీవితం ప్రతి ఒక్కరికి మార్గదర్శకం.. గొప్ప దేశభక్తులలో అటల్‌జీ ఒకరు

- మాజీ ప్రధాని వాజపేయి శత జయంతి సందర్భంగా పవన్ నివాళి
- ఈ సందర్భంగా అటల్‌జీని ప్రశంసలతో ముంచెత్తిన జనసేనాని
- మాతృభూమి స్వేచ్ఛ కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని ప్రశంస
- ఆయన పదాలు, పద్యాలు లక్షలాది మంది హృదయాలను తాకాయన్న పవన్
- వాజ్‌పేయి దేశాన్ని ఐక్యత వైపు పరుగులు పెట్టించారని కితాబు



వివరాలు 2లో..

## బలపడిన అల్పపీడనం అదే ప్రాంతంలో కొనసాగుతోంది

- బంగాళాఖాతంలో అల్పపీడనం
- ఏపీలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- రాగల 24 గంటల్లో బలహీనపడుతుందన్న ఏపీఎస్డీఎంఏ



**పెన్ పవర్ డెస్క్:** నైరుతి బంగాళాఖాతాన్ని ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం బల పడిందని ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ వెల్లడించింది.

వివరాలు 2లో..

## రెండు గంటల్లో శ్రీవారి దర్శనం... ఏఐ టెక్నాలజీని పరిశీలించిన టీటీడీ సభ్యులు

- భక్తులకు తక్కువ సమయంలోనే దర్శనం
- చర్యలు తీసుకుంటున్న టీటీడీ
- బీఆర్ నాయుడిని కలిసిన రెండు ఏఐ సంస్థల ప్రతినిధులు

**పెన్ పవర్ డెస్క్:**తిరుమలకు వచ్చే భక్తులకు తక్కువ సమయంలోనే శ్రీవారి దర్శనం పూర్తయ్యేలా టీటీడీ పాలకమండలి చర్యలు తీసుకుంటోంది. ఇటీవల టీటీడీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన బీఆర్ నాయుడు ఈ అంశంలో చొరవ చూపిస్తున్నారు. బీఆర్ నాయుడు... రెండు ఏఐ టెక్నాలజీ సంస్థల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. సంస్థలు సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఏఐ మోడల్ ను బీఆర్ నాయుడు, టీటీడీ సభ్యులు ఈ సందర్భంగా పరిశీలించారు. ఈ విధానంలో తొలుత... భక్తుడి ఫేస్ రికగ్నిషన్ రికార్డ్ అయ్యాక, ఓ కియోస్క్ నుంచి టోకెన్ (బార్ కోడ్ స్లిప్) వస్తుంది. అందులో భక్తుడి వివరాలు, దర్శనం సమయం ఉంటాయి. నిర్దేశిత సమయానికి భక్తుడు క్యూలైన్ ఎంట్రీ వద్దకు వెళితే ఫేషియల్ రికగ్నిషన్ ఆధారంగా ఆటోమేటిగ్గా గేటు తెరుచుకుంటుంది. ఈ విధానాన్ని ఆ రెండు సంస్థల ప్రతినిధులు టీటీడీ సభ్యుల

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# టాలీవుడ్ కు వరుస కష్టాలు

అడ కత్తెరలో పోక చెక్క.. ఈ సామెత గురించి తెలుసా.. ఇప్పుడు ఈ సామెత లాగానే తెలుగు చిత్ర పరిశ్రమ పరిస్థితి మారిపోయింది. ఇప్పటివరకు పుష్ప వివాదం వల్ల తెలుగు చిత్ర పరిశ్రమ పరిస్థితి మెడవరకే వచ్చేసింది. ఇంకా లాగితే పూర్తిగా మునిగిపోవడం ఖాయమని తెలుస్తోంది.అధికారం కోసం రాజకీయ పార్టీలు ఎన్ని అడ్డదారులైనా తొక్కుతాయి. ఇలాంటి హామీలైనా ఇస్తాయి. ఎలాంటి అవకాశం లభించినా వెంటనే తమకు అనుకూలంగా మార్చుకుంటాయి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి మధ్య ఉప్పు నిప్పులాగా వ్యవహారం ఉంది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి ఇప్పటివరకు కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి నాయకులు పోటాపోటీగా విమర్శలు చేసుకుంటున్నారు. ప్రతి విమర్శలు చేస్తున్నారు. దీంతో ఎన్నికల కాలంనాటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇవి ఎంత వరకు దారి తీస్తాయో తెలియదు కాని.. ప్రస్తుతానికైతే పరిస్థితి బాగోలేదు. ఇక ముందు బాగుపడుతుందని అంచనా కూడా లేదు. పుష్ప వివాదంలోకి రాజకీయ పార్టీలు ఎంట్రీ ఇవ్వడంతో.. ఒక్కసారిగా అది జటిలంగా మారింది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో అల్లు అర్జున్ కు మద్దతుగా భారత రాష్ట్ర సమితి, వైఎస్ఆర్సిపి రంగంలోకి వచ్చాయి. వాటి సోషల్ మీడియా విభాగాలలో అల్లు అర్జున్ కు సంఘీభావం ప్రకటించాయి. ఈ విషయం గురించి తెలుసో, తెలియదో గాని.. అల్లు అర్జున్ ఆ పార్టీల ట్రాప్ లో పడ్డారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.. అందువల్లే ఆయన టార్గెట్ అయిపోయారని.. తన సినీ కెరియర్లో ఎన్నడూ అనుభవించని ఒత్తిడిని చవిచూస్తున్నారని తెలుస్తోంది. పరిస్థితి కూడా ఆయన చేతుల నుంచి దాటిపోయింది. ఆయన భవిష్యత్తు ఏంటో తెలియదు కానీ.. రాజకీయ పార్టీలు ఆయనను వాడుకుంటున్నాయి. తమ ప్రాపకం కోసం అల్లు అర్జున్ కేంద్రంగా రాజకీయాలు చేస్తున్నాయి.సంధ్య థియేటర్ లో తొక్కిసలాట జరిగిన తర్వాత పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. అల్లు అర్జున్ పావుగా వాడుకునేందుకు కొన్ని పార్టీలు రాజకీయం మొదలుపెట్టాయి. టాలీవుడ్ మొత్తం గా కలిసి ప్రభుత్వంపై ఈదురు దాటికి దిగాలని సలహాలిస్తున్నాయి. తమ సోషల్ మీడియా హ్యాండిల్స్ లో ఈ విధమైన ప్రచారం చేస్తున్నాయి. " మొన్న నాగార్జున ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చేశారు. నిన్న ఏదో ఘటన సాకు గా చూపి అల్లు అర్జున్ ను ఇబ్బంది పెడుతున్నారు. రేపటి నాడు జరిగేది మీకే.. అందు గురించే జాగ్రత్తపడండి" అంటూ కొన్ని రాజకీయ పార్టీలు పిలుపునిస్తున్నాయి.. వాస్తవానికి టాలీవుడ్ అనేది రంగుల పరిశ్రమ. అది ఒక అద్దాల మేడ లాంటిది. ఎవరినైనా రెచ్చగొడితే.. వారు అదే కోపంలో రాళ్లు వేస్తే కచ్చితంగా పగిలేది టాలీవుడ్ రంగుల మేడనే. అందువల్లే సినీ ప్రముఖులు నిశ్శబ్దాన్ని పాటిస్తున్నారు.. కానీ రాజకీయ పార్టీలు ఊరుకోవు కదా. టాలీవుడ్ ను రోడ్డుమీద లాగడానికి కొన్ని పార్టీలు గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నాయి. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు చేసిన మేళ్లను గుర్తుకు తెచ్చుకొని.. ప్రస్తుత రేవంత్ ప్రభుత్వం పై ఎదురు దాడికి దిగాలని పిలుపునిస్తున్నాయి. అయితే నాటి ప్రభుత్వ పెద్దలతో అంట కాగిన వారు మొత్తం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి ఎవరైనా నిరసన స్వరం వినిపిస్తే.. పరిస్థితి ఎలా ఉంటుందో వారికి తెలుసు. రేవంత్ రెడ్డి ఏం చేస్తారో కూడా తెలుసు. అందువల్లే తెలుగు చిత్ర పరిశ్రమ నిశ్శబ్దంగా ఉంటున్నది. అటు ప్రతిపక్ష పార్టీ చేస్తున్న ఒత్తిడి నుంచి.. అధికార పార్టీ కన్నెర్ర నుంచి తట్టుకోలేక.. మౌనంగా ఉండిపోతున్నది..సీఎం రేవంత్‌రెడ్డి అల్లు అర్జున్ తీరును తప్పు పడుతుండగా, సీఎం సన్నిహితుడైన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాత్రం తెలుగు సినిమా ఇండస్ట్రీ హైదరాబాద్‌లోనే ఉండాలని రిక్వెస్ట్ చేశారు. డిసెంబర్ 4న అల్లు అర్జున్ సంధ్య థియేటర్‌కు రావడం, అక్కడ తొక్కిసలాట జరగడం, మహిళ మృతి, బాబు స్పృహతప్పడం వంటి ఘటనలపై హైదరాబాద్ సీపీ సీవీ.ఆనంద్ వీడియో విడుదల చేశారు. దీంతో ఇండస్ట్రీ హైదరాబాద్ నుంచి తరలిపోతుందన్న ప్రచారం జోరందుకుంది. దీనిపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. అల్లు అర్జున్ డిసెంబర్ 4న రోడ్‌షో చేశారా లేదా అనేది వీడియో చూస్తే అర్థమవుతుందన్నారు. పోలీసులు పర్మిషన్ ఇచ్చారా లేదా.. సంధ్య థియేటర్ నుంచి కారులో నిలబడి అభిమానులకు అభివాదం చేయడం తదితర విషయాల్లో వాస్తవాలు అల్లు అర్జున్‌కు కూడా తెలుసని చెప్పారు.సినీ ఇండస్ట్రీని సీఎం టార్గెట్ చేయలేదని శ్రీధర్‌బాబు తెలిపారు. అరెస్ట్ అయినందుకు అల్లు అర్జున్‌ను పరామర్శిస్తున్న సినీ ప్రముఖులు బాధిత కుటుంబాన్ని పట్టించుకోవడం లేదని సీఎం ఆవేదన చెందారన్నారు.అందుకే ఆరోజు జరిగిన ఘటనపై అసెంబ్లీలో బాధతో మాట్లాడారని చెప్పుకొచ్చారు. సినిమా ఇండస్ట్రీ ఇక్కడే ఉండాలన్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడీలు, రాయితీల విషయంలో ఎలాంటి వివక్ష ఉండదని స్పష్టం చేశారు.

తెలుగు సినిమా ఇండస్ట్రీ తరలిపోతుందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో మంత్రి శ్రీధర్‌బాబు చేసిన రిక్వెస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై తెలుగు సినీ అభిమానులు, నెటిజన్లు స్పందిస్తున్నారు. అల్లు అర్జున్‌ను టార్గెట్ చేయడం వెనుక కుట్ర ఉందని చాలా మంది భావిస్తున్నారు. ఈమేరకు కామెంట్ చేస్తున్నారు. పొరపాటున జరిగిన దానికి ఈ కేసులో ఏ11గా ఉన్న అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు

# కష్టాలు వచ్చినప్పుడు వ్యక్తిత్వాన్ని అమ్ముకోకూడదు

- మొదటి పేజీ తరువాయి

కనిపిస్తే రూ.36 వేలు అని, కండువా వేసుకుని ఇంట్లోంచి రైతు బయటకు వస్తే నీకు రూ.20 వేలు అని ఇంట్లో ఎవరినీ వదిలిపెట్టకుండా ఆశపెట్టారు. వారంతా మా డబ్బులు ఏమయ్యాయని నిలదీస్తారు, ఏ టీడీపీ కార్యకర్త ఎవరి ఇంటికి వెళ్ళే పరిస్థితి లేదుజమిలి ఎన్నికలు 2027లో అంటున్నారు, నెలలు గడిచేకొద్ది చంద్రబాబులో భయం పెరిగిపోతుంది, మనం రెట్టించిన ఉత్సాహంతో ముందుకెళుతున్నాం, మన ప్రభుత్వం మళ్ళీ రాగానే నాతో పాటు ఈ కష్టాల్లో ఉన్నవారికి మంచిరోజులు వస్తాయి, ఇబ్బందులు కొంతకాలం ఉంటాయి, మనల్ని ప్రలోభాలకు గురిచేసినా కొంత ఓపిక పట్టండి, మీకు నా తమ్ముడు అవినాష్ అందుబాటులో ఉంటారు, మీకు ఏ అవసరం వచ్చినా తనను కలవండి, తప్పకుండా సాయం చేస్తారు, నేను కడప బిడ్డను కాబట్టే మీరంటే నాకు ప్రత్యేకమైన అనుబంధం, మీరందరి ప్రేమ ఎప్పటికీ మరిచిపోనుమనం ఇంత త్వరగా ప్రజల్లోకి వెళ్ళాల్సి వస్తుందనుకోలేదు, చంద్రబాబు బాదుడే బాదుడులాగా పాలన సాగిస్తున్నారు, సూపర్ సిక్స్ లేదు సూపర్ సెవెన్ లేదు, అందుకే మనం పోరుబాట

పట్టాల్సి వస్తుంది, ఇప్పటికే రైతు ధర్నా చేశాం, ఈ నెల 27న కరెంట్ బిల్లులపై మరో నిరసన కార్యక్రమం, జనవరి 3న విద్యార్థుల ఫీజురీఇంబర్స్‌మెంట్‌పై వారి తరుపున మరో కార్యక్రమం చేయాల్సి వస్తుంది. మీ అందరి సహాయ సహకారాలు కావాలి, మీరంతా నా కుటుంబ సభ్యులుగా భావిస్తున్నాను.

# అధికారుల జేబులు ఫుల్.. సంస్థకు ఆదాయానికి నిల్..!

- మొదటి పేజీ తరువాయి

కొంత నాయకులు ఇష్టారాజ్యంగా అవినీతి, అక్రమాలకు పాల్పడి పుష్కలంగా దోచేశారనే ఆరోపణలున్నాయి. వారికి తామేమీ తక్కువ కాదన్నట్లుగా ఈ శాఖ అధికారులు పోటీలు పడినట్లు కనిపిస్తోంది. కొంత మంది అధికారులు సిండికేట్ గా ఏర్పడి అవకాశమున్న ప్రతిచోటా దోచేశారనే ఆరోపణలు బహిరంగా వినిపిస్తున్నాయి. ఫలితంగా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడిందని చెబుతున్నారు. ఈ సిండికేట్ అవినీతిపై

ఆ శాఖ ఉన్నతాధికారులకు అధారాలతో రాతపూర్వకంగా ఫిర్యాదులు చేసినట్లు తెలిసింది. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు అనుమతులు లేకుండా సిండికేట్ గా ఏర్పడిన ఆదాయానికి గండికొట్టి అనధికారికంగా చేసిన కొన్ని పనుల వివరాలిలావున్నాయి..

- శ్రీకాళహస్తి సబ్ డివిజన్ తొట్టంబేడు సెక్షన్ బంగారమ్మ కాలనీలో నాగాలమ్మ గుడికి సమీపంలో ఓ వ్యక్తి బహుళ అంతస్తుల భవనానికి ఏలాంటి ప్రతిపాదనలు లేకుండానే ఎనిమిది ఇళ్ళుకు సర్వీసులిచ్చారు. ఇందుకు లక్షకుపైగా ముట్టినట్లు ఆరోపణలున్నాయి.
- శ్రీకాళహస్తి ఆపరేషన్ సెక్షన్ లో కొత్త కోనేరు (పూసల వీది దగ్గర) వద్ద అనధికారిగా ఒక ఫోల్ ను మార్చారు.
- శ్రీకాళహస్తి ఆపరేషన్ సెక్షన్ లో బహుదూర్ పేటకు తూర్పు వైపున గల శాంతి నగర్ నందు ఒక 100 కె.వి.ఎ.డి.టి.ఆర్ అనధికారికంగా మార్పు.
- శ్రీకాళహస్తి ఆపరేషన్ సెక్షన్ బహుదూర్ పేట రామారావు టిఫిన్ సెంటర్ దగ్గర అనధికారికంగా ఒక ఎల్ టి ఫోల్ మార్పు.
- బహుదూర్ పేట పాత పెట్రోలు బంకు దగ్గర అనధికారికంగా ఒక కొత్త పోలు వేశారు.
- కొత్తపేట నంది అపార్ట్మెంట్ సందులో ఒక ఎల్ టి ఫోల్ వేశారు.
- ఎస్ డీకే నగర్ నందు ఒక వెంచర్ కు 7 పోల్స్ అనధికారికంగా వేశారు.
- కొత్తపేట బాలికల ఉన్నత పాఠశాల ఎదురుగా 611 కెవి ఫోల్స్ మార్పు చేశారు.
- ఆర్టీసీ బస్టాండు వద్ద అనధికారికంగా ఫోల్స్ మార్చారు.
- నగరి వీధి ప్రక్కన పాత పోస్టాఫీసు వద్ద 100 కె.వి ఎడిటిఆర్ అనధికారికంగా మార్పు.
- రాజీవ్ నగర్ నందు లైన్స్, ఫోల్స్ సుమారు 2 కి.మీ కొత్త కండ్రిగ వరకు అనధికారికంగా వేశారు.
- స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ వద్ద 33 కె.వి పోల్సు ఏడు మార్పు చేశారు.
- అమ్మపాళెం గ్రామం దగ్గర 33 కేవీ పది ఫోల్స్ అనధికారికంగా మార్పు చేశారు.
- శివం కళ్యాణ మండపం దగ్గర అనధికారికంగా 2 పోల్సు వేశారు.
- అక్కుర్తి దగ్గర 33 కె.వి ఫోల్స్ నాలుగు మార్చారు.
- వాంపల్లి దగ్గర వెంచర్లో 4 ఫోల్స్ మార్పు.
- బి.హెచ్.ఇ.ఎల్ కు పోయే 33 కేవీ లైన్ దగ్గర అనధికారికంగా 7 పోల్సు మార్చారు.
- వాగివేడు దగ్గర 33 కేవీ 3 పోల్సు మార్చారు.
- ఇనగలూరు దగ్గర సింగిల్ డిటిఆర్ అనధికారికంగా అమర్చారు.
- తొట్టంబేడు సెక్షన్ బంగారమ్మ గుడి దగ్గర 33 కెవీ 2 ఫోల్స్ మార్చారు.
- తొట్టంబేడు సెక్షన్ పెద్ద కన్నలి దగ్గర 33 కెవి ఒక ఫోల్ అనధికారికంగా మార్చారు.

ఇలా గత వైసీపీ పాలనలో కొంత మంది అధికారులు చేతివాటం ప్రదర్శించి లక్షలాధి రూపాయలను దోచుకున్నారనే ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరిపి విద్యుత్ శాఖ ఆదాయమునకు గండి కొట్టిన సంబందిత అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# సీఎం సూచనల మేరకు నిర్ణయాలు తీసుకున్నాం

**పెన్ పవర్ డెస్క్:** తిరుమల అన్నమయ్య భవన్ లో 6 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన టీటీడీ పాలకమండలి సమావేశం ముగిసింది. పాలకమండలి నిర్ణయాలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మీడియాకు వివరించారు.

సాధారణ భక్తులకు తక్కువ సమయంలో శ్రీవారి దర్శనం కలిగించేలా ఏఐ టెక్నాలజీ సాయం తీసుకోవడంపై కసరత్తు చేస్తున్నామని, ఏఐ టెక్నాలజీ అందించే పలు విదేశీ కంపెనీల డెమోలను పరిశీలిస్తున్నామని చెప్పారు. ఇవాళ కూడా రెండు కంపెనీల ప్రజంటేషన్ ను పరిశీలించామని, మిగతా కంపెనీల కాన్సెప్టులను కూడా పరిశీలించి మరో రెండు మూడు నెలల్లో సౌలభ్యమైన విధానాన్ని అమలు చేస్తామని బీఆర్ నాయుడు వివరించారు. ఇక, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు.

# వర్సిటీలకు వీసీల నియామకంపై దృష్టి సారించిన మంత్రి నారా లోకేశ్

- మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు అనేక కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలోని 17 విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యావంతులను వైస్-చాన్స్ లర్లుగా నియమించేందుకు నోటిఫికేషన్లు ఇచ్చి, సెర్చి కమిటీలను ఏర్పాటు చేశారు. అంతేకాదు, సమర్థ్ యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అన్ని యూనివర్సిటీల్లో అమలు చేసేలా ఆదేశాలిచ్చారు.

**ఎన్ఆర్ఐఎఫ్ ర్యాంకింగ్ మెరుగుదలకు కృషి**

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ మెరుగుదలకు వ్యూహాత్మక ఫ్రేమ్‌వర్క్, మెంటర్‌షిప్ కమిటీలు ఏర్పాటుచేశారు. సమగ్ర పరీక్షల నిర్వహణ వ్యవస్థ ద్వారా పరీక్ష ప్రక్రియల ఆటోమేషన్ కోసం దశలవారీ ప్రణాళిక రూపొందించారు. మెరుగైన యూనివర్సిటీ మేనేజ్ మెంట్ సిస్టమ్ అమలుకోసం డిల్లీ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతోపాటు ఈ-సమర్థ్ వ్యవస్థ ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో పురోగతిలో ఉంది.

రాష్ట్రంలో ప్రస్తుతం 22% కళాశాలలు న్యాక్ గుర్తింపు పొందగా, 2028 నాటికి నూరుశాతం %చీూూాజ% అక్రిడిటేషన్ సాధించేందుకు చురుకైన ప్రయత్నాలు జరుగుతున్నాయి. మూడు కొత్త కాలేజిలతో సహా 22 ప్రభుత్వ కళాశాలలకు స్వయంప్రతిపత్తి హోదా కల్పించారు.

# వాజ్‌పేయి జీవితం ప్రతి ఒక్కరికి మార్గదర్శకం.. గొప్ప దేశభక్తులలో అటల్‌జీ ఒకరు

**పెన్ పవర్ డెస్క్:** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ మంగళవారం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆయనకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గొప్ప దేశ భక్తులలో ఆయన ఒకరని కొనియాడారు. మాతృభూమి స్వేచ్ఛ కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు.

ఆయన అసాధారణ మాటతీరు దేశ భక్తుల గుండెల్లో మంటలు రగిలించగలదని, అలాగే ప్రత్యర్థుల వెన్నులో వణుకు పుట్టించలదని తెలిపారు. అటల్‌జీ అద్భుతమైన వాక్చాతుర్యం గల గొప్ప రాజనీతిజ్ఞుడని పవన్ ప్రశంసించారు. ఆయన పదాలు, పద్యాలు లక్షలాది మంది హృదయాలను తాకాయన్నారు. చాలా మందికి స్ఫూర్తినిచ్చాయని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఆయన విలక్షణమైన మాటలు తనను వ్యక్తిగతంగా రాజకీయ పార్టీని నడిపించడంలో మార్గనిర్దేశం చేశాయన్నారు. వాజ్‌పేయి దేశాన్ని ఐక్యత వైపు పరుగులు పెట్టించారని వెల్లడించారు. అటల్‌జీ భారతదేశపు ఆధునిక వాస్తుశిల్పిలలో ఒకరని, ఆయన నాయకత్వం భారతదేశ విధిని మార్చిందని పవన్ ప్రశంసించారు. ఆయన నాయకత్వం భారతదేశ పరిస్థితులను మార్చివేశాయని స్వర్ణ చతుర్భుజం నుంచి, పోఖ్రాన్ అణు పరీక్షల వరకు, సర్వశిక్షా అభియాన్ నుంచి అందరికీ విద్యను అందించే అన్నపూర్ణ అన్న యోజన వరకు అహర్నిశలు ప్రజల కోసం శ్రమించిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. ఇక హిందీలో చారిత్రాత్మక ఐక్యరాజ్యసమితి ప్రసంగం అనేది ప్రపంచ వేదికపై ఆత్మవిశ్వాసం, స్వావలంబన భారత్ గురించి ఆయన దృష్టిని ప్రతిబింబిస్తుందన్నారు.

# జైల్లో నందిగం సురేశ్ ను ఎలా ఉంచాలనేది నేరుగా సీఎం కుమారుడే ఫోన్ చేసి చెబుతున్నారు

- మొదటి పేజీ తరువాయి

లొసుగులను ఉపయోగించి జైల్లో ఉంచుతున్నారని చెప్పారు. నందిగం సురేశ్ కు జైల్లో కనీస సదుపాయాలను కూడా అందించడం లేదని సజ్జల విమర్శించారు. వాటర్ బాటిల్ కూడా అనుమతించడం లేదని చెప్పారు. జైల్లో నందిగం సురేశ్ ను ఎలా ఉంచాలనేది నేరుగా ముఖ్యమంత్రి కుమారుడే ఫోన్ చేసి చెబుతున్నారని దుయ్యబట్టారు. 30 ఏళ్ల క్రితం నక్సలైట్లను అరెస్ట్ చేసినట్టు... సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టిన వారిని అరెస్ట్ చేస్తున్నారని సజ్జల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజల కోసమే ఉపయోగించాలని చెప్పారు.

కక్ష తీర్చుకోవడంలో కూటమి ప్రభుత్వం కొత్త కొత్త పద్ధతులను ఉపయోగిస్తోందని అన్నారు. మీ కంటే బలంగా కొట్టే శక్తి వైసీపీకి ఉందని... నాలుగేళ్లలో తాము మళ్లీ అధికారంలోకి వస్తామని... అప్పుడు తాము చెప్పినా తమ వాళ్లు వినే పరిస్థితి ఉండదని హెచ్చరించారు.

### బలపడిన అల్పపీడనం

# అదే ప్రాంతంలో కొనసాగుతోంది

- మొదటి పేజీ తరువాయి

బలపడిన అల్పపీడనం ప్ర స్తుతం అదే ప్రాంతంలో కొనసాగుతోందని... ఇది పశ్చిమ నైరుతి దిశగా పయనిస్తూ రాగల 24 గంటల్లో క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో ఏపీలో రాగల రెండ్రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ వివరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

# రెండు గంటల్లో శ్రీవారి దర్శనం... ఏఐ టెక్నాలజీని పరిశీలించిన టీటీడీ సభ్యులు

- మొదటి పేజీ తరువాయి

ముందు డెమో ఇచ్చారు. తాజాగా ప్రజంటేషన్ ఇచ్చిన రెండు కంపెనీలు 14 దేశాల్లో ఏఐ సంబంధిత సేవలు అందిస్తున్నాయని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. శ్రీవారి దర్శనం అంశంలో ఏఐ టెక్నాలజీ అందిస్తామంటూ మరికొన్ని సంస్థలు కూడా ముందుకొస్తున్నాయని, వాళ్ల కాన్సెప్టులు కూడా పరిశీలించిన తర్వాత, మేలైన విధానాన్ని ఖరారు చేస్తామని తెలిపారు.

# మేము ఏ కూటమిలో చేరం

- మొదటి పేజీ తరువాయి

మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ మాట్లాడుతూ... 40 ఏళ్ల రాజకీయ జీవితంలో సీఎం చంద్రబాబు ఎప్పుడూ చెప్పిన పని చేయలేదని అన్నారు. చంద్రబాబు చేతిలో ప్రజలు నాలుగోసారి మోసపోయారని చెప్పారు.

# అంబేద్కర్‌ను మానసిక క్షోభకు గురిచేసింది కాంగ్రెస్సే

- మొదటి పేజీ తరువాయి

గుప్పించుకుంటు న్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు.బీఆర్ అంబేద్కర్‌ను రెండు పర్యాయాలు ఎన్నికల్లో ఓడించి పార్లమెంట్‌లో అడుగు పెట్టనీయకుండా కాంగ్రెస్ పార్టీయే ఆయనను మానసిక క్షోభకు గురిచేసిందని పురందేశ్వరి ఆరోపించారు. రాజ్యాంగ నిర్మాతను తీవ్రంగా అవమానించారని ఆమె మండిపడ్డారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని గౌరవిస్తున్న పార్టీ బీజేపీ అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని పురందేశ్వరి అన్నారు. వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఆయనకు 'భారతరత్న' అవార్డ్ ప్రకటించామని ఆమె ప్రస్తావించారు.సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనపై స్పందించిన పురందేశ్వరి ... థియేటర్ వద్ద మరింత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసి ఉంటే ప్రమాదం జరిగి ఉండేది కాదన్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరగాలన్నారు. ఏపీలో 25 లక్షలకు పైగా బీజేపీ సభ్యత్వాలు నమోదవుతున్నాయని ఆమె వెల్లడించారు. రాజమహేంద్రవరంలో మీడియాతో పురందేశ్వరి మాట్లాడారు.

# ముందే నిర్ణయించారు..

- మొదటి పేజీ తరువాయి

వ్యక్తం చేసింది. ఎంపిక ప్రక్రియ లోపభూయిష్టంగా ఉందని, ముందే నిర్ణయించి అందుకు అనుగుణంగా కసరత్తు చేపట్టారంటూ లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఆరోపణలు గుప్పించారు. పరస్పర సంప్రదింపులు జరపలేదని, ఏకాభిప్రాయాన్ని తీసుకోలేదని విమర్శించారు.న్‌హెచ్చార్సీ చైర్మన్ పదవికి జస్టిస్ రోహింటన్ ఫాలీ నారీమన్, జస్టిస్ కుట్టియిల్ మాథ్యూ జోసెఫ్ పేర్లను రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ప్రతిపాదించారు. అయితే, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.రామసుబ్రమణియన్ ఎన్‌హెచ్చార్సీ చీఫ్‌గా ఎంపికయ్యారు. సభ్యుల స్థానానికి జస్టిస్ ఎస్ మురళీధర్, జస్టిస్ అకిల్ అబ్దుల్ హమీద్ ఖురేషీల పేర్లను సిఫార్సు చేశారు. వీరిద్దరికీ మానవ హక్కులను సమర్థించడంలో చక్కటి ట్రాక్ రికార్డులు ఉన్నాయని సూచించారు. అయినప్పటికీ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని, వీరి చేరిక ఎన్‌హెచ్చార్సీలో వైవిధ్యానికి దోహదం చేస్తుందని అసమ్మతి నోట్‌లో పేర్కొన్నారు. ఎన్‌హెచ్చార్సీ చైర్మన్ నియామకంలో ప్రాంతం, మతం, కులాల సమతుల్యతను పాటించలేదని అన్నారు. ఈ మేరకు అసమ్మతి నోట్‌లో రాహుల్ గాంధీ, ఖర్గే పేర్కొన్నారు. ఇటువంటి ఎంపిక ప్రక్రియ 'ప్రభుత్వ తోసిపుచ్చే విధానాన్ని' స్పష్టం చేస్తోందని ఆరోపించారు.

# అల్లు అర్జున్‌ను... ఆ తర్వాత సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తా

- మొదటి పేజీ తరువాయి

పరామర్శించారు. వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం దిల్ రాజు మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి తనను ఎఫ్‌డీసీ చైర్మన్‌గా నియమించారని, అమెరికాలో ఉన్నందున ఇన్ని రోజులు ఆయనను కలవలేకపోయానన్నారు. అమెరికా నుంచి రాగానే సీఎంను కలిసినట్లు చెప్పారు. అల్లు అర్జున్ సహా సినిమా పెద్దలను కలుస్తానని... అనంతరం పరిశ్రమ అభిప్రాయాన్ని రేవంత్ రెడ్డికి చెబుతానన్నారు. ఇందుకోసం రేపు లేదా ఎల్లుండి సీఎంను మరోసారి కలుస్తానన్నారు. తాను ప్రభుత్వాన్ని, సినీ పరిశ్రమను సమన్వయం చేస్తానన్నారు.సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో రేవతి మృతి చెందడం బాధాకరమన్నారు. ఆమె కుటుంబానికి చిత్ర పరిశ్రమ, ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ ఘటనను ఎవరైనా కావాలని చేస్తారా? రేవతి కుటుంబం వినోదం కోసం సినిమాకు వెళితే ప్రమాదవశాత్తు ఇలా జరిగిందని ఆవేదన చెందారు. రేవతి భర్త భాస్కర్‌కు శాశ్వత ఉపాధిని కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. సినిమా పరిశ్రమలో శాశ్వత ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు.చిత్ర పరిశ్రమను ప్రభుత్వం దూరం పెడుతుందనేది దుష్ప్రచారం మాత్రమే అన్నారు. చిత్ర పరిశ్రమకు అన్ని విధాలుగా అండగా ఉంటామని సీఎం హామీ ఇచ్చారని తెలిపారు. త్వరలో సీఎంను కలిసి అన్ని విషయాలపై చర్చిస్తామన్నారు. ఎలాంటి సమస్య రాకుండా చూసే బాధ్యత తనదే అన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ వేగంగా రికవరీ అవుతున్నాడని తెలిపారు.

# అనిగేరు గ్రామంలో రెవెన్యూ సదస్సు .



**అడ్డతీగల,పెన్ పవర్, డిసెంబర్24:** అడ్డతీగల పంచాయితీ అనిగేరు గ్రామంలో తాసిల్దార్ సూర్యారావు ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సునిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనిగేరుగ్రామం నుండి అధిక సంఖ్యలో రైతులు పాల్గొని వారి భూమికి ఉన్నటువంటి సమస్యలను, తాసిల్దార్ సూర్యారావు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. మోటివేషన్ అప్లికేషన్స్ తీసుకోవడం జరిగింది, ఈ సమావేశంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించే మార్గం చూస్తామని, ఈ సందర్భంగా అన్నారు, ఈ కార్యక్రమంలో వీఆర్వో రాజేశ్వరి ,సర్వేలు వి .మనోహర్ ,జ్యోతి ,గణేష్ మరియు సచివాలయం సిబ్బంది. డి .ఏ .సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ మురి అబ్బాయి రెడ్డి. బాల్ రెడ్డి ,బాపనమ్మ, విష్ణు , మొదలగు వారుపాల్గొన్నారు.


# పెన్ పవర్

## ఉభయ గోదావరి

కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు




# రైతులకు నీటి కొరత లేకుండా చూస్తా మంత్రి సుభాష్

**రామచంద్రపురం, పెన్ పవర్ డిసెంబర్ 24:** రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండల పరిధిలోని దుగ్గుదూరు, ఉప్పుమిల్లి గ్రామాల రైతులకు సాగు నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మంగళవారం మంత్రి సుభాష్ ఇరిగేషన్ శాఖ అధికారులు, రైతులతో కలిసి పలు పంట కాలువలు, డ్రైన్ లను పరిశీలించారు. ప్రస్తుత రబీ సీజన్లో రైతులకు ఎలాంటి నీటి కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. దుగ్గుదూరు ఛానల్, కుయ్యేరు ఈస్ట్ సైడ్ ఉన్న మూడువేల ఎకరాల్లో సుమారు వెయ్యి ఎకరాలకు సాగునీటి కొరత వస్తున్న నేపథ్యంలో సాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు మంత్రి సుభాష్ సూచించారు. అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు. అన్నదాతలను ఆదుకునేందుకు, వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్లో నిధులు కేటాయించామన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నలను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ పరంగా ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకొస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏపీ ఎస్ డి సి అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రబీ సీజన్లో మినహా ఖరీఫ్ సీజన్లో సాగునీటికి ఎలాంటి కొరత లేదని మంత్రి సుభాష్ కు ఇరిగేషన్ అధికారులు వివరించారు. మంత్రి సుభాష్ వెంట ఇరిగేషన్ ఈఈ వి వి రామకృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యు.రమేష్ బాబు, ఏఈ విన్నకోటి సుజాత, కూటమి నాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో**




**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 24:** ఏసుక్రీస్తు అందించిన శాంతి, ప్రేమ,దయ, ఐక మత్యం సందేశాన్ని ప్రతి ఒక్కరు ఆచరించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశం నందు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో జిల్లా సెమీ క్రిస్మస్ హై టీ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ మత పెద్దలు అభీష్టానికి అనుగుణంగా వివాహ లైసెన్సుల సమస్యలు పరిష్కారానికి కమ్యూనిటీ హాల్, మందిరాలు నిర్మాణా నికి ప్రభుత్వ స్థలాల ఎంపికకు తగిన సహకారం అందిస్తానని తెలిపారు క్రీస్తు బోధనలు అందరికీ ఆచరణీయమని, ఏసుక్రీస్తు అందించిన శాంతి, ప్రేమ, దయ, ఐకమత్యం సందేశాన్ని ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. నీ వలె నీ పొరుగు వారిని ప్రేమతో ఆదరించాలన్నారు ప్రేమ కరుణ శాంతికి ప్రతిరూపం క్రిస్మస్ అన్నారు. ప్రపం చవ్యాప్తంగా జరుపుకునే ఏకైక పర్వదినం క్రిస్మస్ అన్నారు. దైవ కుమారుడి త్యాగాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ఏసుక్రీస్తు చూపిన ప్రేమ అనురాగం ప్రజలు మనుగడ జీవనశైలిని మార్చేసాయ న్నారున్నారు యేసుక్రీస్తు జన్మదిన వేడు కలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు లోక రక్షకుడైన యేసు ప్రభువు అందరికి చల్లని దీవెనలు అందించాలని ఆకాంక్షించారు క్రీస్తు బోధ నలు సర్వ మాన వాళికి ఆచరణీయమన్నారు. క్రిస్మస్ పండుగతో ప్రతి ఇంటా శాంతి సౌభాగ్యాలు నెలకొనా లని ఆకాంక్షించారు. ఈ సంద ర్భంగా క్రైస్తవ సోదరులకు ఆయన క్రిస్టమస్ శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేసి క్రైస్తవులకు, చిన్నా రుల కు పంచిపెట్టారు. కొవ్వొ త్తు వెలిగించి క్రిస్మస్ శుభా కాంక్షలు చెప్పారు. పలువురు చిన్నారులు వేషధారణలతో అలరిం చారు. తొలుత రెవరెండ్ నున్న ప్రభు కుమార్ ఎం ఓ శివ, వై పరంజ్యోతి, ఇమ్మాను యేల్ పాస్టర్లు క్రీస్తు జన్మ విశిష్టత, బోధనలు, క్రిస్మస్ పండుగ గురించి తెలియ జేశారు. బైబిలు గ్రంథ పఠనం చేశారు. ఏసుప్రభువు జన్మదిన వృత్తాంతాన్ని తెలిపే చక్కని నృత్య గేయాలు, ప్రార్ధనలు, గీతాలు ఆలపిం చారు. అధికారులకు ఆశీర్వచ నాలు పలికారు. ఈ కార్యక్ర మంలో మైనారిటీ సంక్షేమ అధికారి ఎం సునీల్ కుమార్, వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ సిబ్బంది విద్యార్థిని విద్యా ర్థులు పాస్టర్లు తదితరు లు పాల్గొన్నారు.



# ఆర్థిక సంఘం నిదుల బిల్లుల చెల్లింపులలో అవినీతి ఆరోపణలు

**-జాలిపూడి ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యుల ఫిర్యాదు**
**-బిల్లుల చెల్లింపులపై అధికారుల పర్యవేక్షణ కరవు**

**ఏలూరు డిసెంబర్ 24 పెన్ పవర్ :** ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుండి డిసెంబర్ 30 వరకు జాలిపూడి గ్రామపంచాయతీకి జమకాబడిన 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి బిల్లుల చెల్లింపులో అవకతవకలు జరిగాయని ఉప సర్పంచ్ దాసరి నరసింహారావు (బుజ్జి బాబు),పాలకవర్గ సభ్యులు, సర్పంచ్ వీధి నవ్య, పంచాయతీ కార్యదర్శి సోమాదుల కుమార్ లపై చేసిన ఫిర్యాదుల మేరకు జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు జూన్ నుండి మే వరకు దస్త్రాలు పరిశీలించి ఇంటి పన్నులు, నిధులు వినియోగానికి సంబంధించి రు.39.84 లక్షల నిధులు దుర్వినియోగం చేసినట్లు దర్యాప్తు అధికారులు జిల్లా పంచాయితీ అధికారికి సమర్పించారు. దర్యాప్తు అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా సర్పంచ్ వీధి నవ్య చెక్ పవర్ ను రద్దు చేశారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడిన సర్పంచ్, కార్యదర్శుల నుండి రికవరీకి ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిన్న కుండిపోయారని విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. మే నెల తరువాత జరిగిన చెల్లింపులలో కూడా అవకతవకలు జరిగాయని

మే నెల తరువాత చెక్ పవర్ రద్దయ్య వరకు జరిగిన చెల్లింపులలోనూ అవకతవకలు జరిగాయని ఆరోపించారు.వైకాపాపాలనలో కునారిల్లిన గ్రామపంచాయతీ వ్యవస్థకు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామ పంచాయతీలకు 15 ఆర్థిక సంఘం నిధులు భారీ ఎత్తున విడుదల చేసింది. ఈ ఏడాది జాలిపూడి పంచాయతీకి విడుదల చేసిన నిధులతో చేపట్టిన పనులు, విద్యుత్ మోటార్ల కొనుగోళ్లు, కాంట్రాక్ట్ సిబ్బంది జీతాలు చెల్లింపులు, లైమ్ బ్లీచింగ్, ఎల్ఈడి బల్బుల



కొనుగోలు, పైపులైన్ల నిర్వహణ, బోర్ల తవ్వకం, చెత్తను ఏలూరు డంపింగ్ యార్డ్ కు తరలింపు పనులలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్నారు.ఈ అక్టోబర్17న ఓచర్ నెంబర్ 28 ద్వారా రు. 159809, అక్టోబర్ 5న ఓచర్ నెంబర్ 27 ద్వారా రు.71,000/- ఓచర్ నుంబర్ 1 ద్వారా మోటార్ కొనుగోలుకు,అ న్ టైడ్ గ్రాంట్ నిధులు రు. 1,50,548లు ఒచర్ నెం 5 ప్రకారం లైమ్ బ్లీచింగ్ కొనుగోలుకు రు.50,234,ఇలా పలు ఓచర్ల ద్వారా లక్షలాది రూపాయలు చెల్లింపులు జరిగాయని, చెల్లించిన బిల్లులను నేరుగా వారి అకౌంటులకు యమ చేయకుండా వేరే వాళ్ళ ఖాతాలకు మళ్లించి అక్రమాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. దుర్వినియోగమైన నిధులను రికవరీ చేసి, దుర్వినియోగానికి సహకరించిన చర్యలు తీసుకోవాలని,గాడిద తప్పిన పంచాయతీ పాలనను సరిదిద్దే విధంగా నిధుల దుర్వినియోగం జరగకుండా జాయింట్ చెక్ పవర్ ఏర్పాటు కల్పించాలని, పాలకవర్గం సభ్యులు కోరుతున్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలి




**అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**

**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 24:** మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు. మాదక ద్రవ్యాలు గంజాయి వాడకం నిరోధంపై జిల్లాస్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం అదో తప్పు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సంద ర్భంగా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లా డుతూ విద్యార్థులు, యువతను సన్మార్గంలో నడిపి, వారిలో వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపర్చి, ఉన్నత లక్ష్యాలను చేరుకునే దిశగా ప్రోత్సహించాలన్నారు నేడు సమాజం ఎదుర్కొంటున్న సమస్య ల్లో యువత మాదక ద్రవ్యాలకు బానిసలుగా మా రడమన్నది ప్రధాన సమస్యగా మారిందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన యువత ఏవిధంగా చెడిపో తున్నారో వివరించి, వారిని తిరిగి సన్మార్గంలో నడిపేందు కు జిల్లా పోలీసుశాఖ చర్యలు చేపట్టిందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం యువత పై ఏవిధంగా చెడు ప్రభా వాన్ని చూపివారి జీవి తాలను, కుటుంబాలను ఏవిధంగా అస్తవ్యస్తం చేస్తున్నదన్న విషయాలు సులువుగా అర్థమయ్యే విధంగా పోస్టర్లు, పాంప్లెట్లు, బ్యానర్లు సంబంధిత స్కూల్ మరియు కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేయాలన్నారు. విద్యావ్యవస్థలలో ఎన్సిసి విద్యార్థులు టీచర్లతో క్లబ్బులు ద్వారా సమాచారాన్ని సేకరిస్తూ మాదక ద్రవ్యాలు నిరోధక కమిటీ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే సంబంధిత స్టేషన్ హౌస్ అధికారి కమిటీకి నివేదించి నివారణ చర్యలను బలోపే తం చేయాలన్నారు. ప్రతి నెల ఒక గంట పాటు మాదక ద్రవ్యాల నియంత్ర ణపై సమావేశం నిర్వహించి 30 నిమిషాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ 30 నిమిషాలు నిరోధక అంశాలపై అవగా హన కల్పించాలన్నారు. చిన్న వీడియోలను ప్రదర్శించా లన్నారు అదే విధంగా మత్తు పదార్థాలు వలన యువత శరీరం, నాడీ వ్యవస్థపై దుష్ప్రభావాన్ని ఏవిధంగా చేస్తుందో పవర్ పాయింట్ ప్రజెంటేషనుతో వివరించి, యువతలో చైతన్యం తీసుకొని వచ్చేందుకు చర్య లు గైకొనాలన్నారు. జిల్లా ఎస్పీ బి కృష్ణారావు మాట్లా డుతూ విద్యాసంస్థ లవారీగా క్లబ్బులు కమిటీలను ఏర్పాటు చేయాలని ఎన్ఫోర్స్మెంట్ ఆపరేషన్స్ బలపరచాలని గంజాయి అమ్మే వాళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారిని సమీప ఆసుపత్రులలో డీఎడిక్షన్ కేంద్రాల ద్వారా సక్రమంగా పరివర్తన చెందే విధంగా ప్రయత్నించాలన్నారు యువత ఒకసారి డ్రగ్స్ ను వినియోగిస్తే ఏమీ కాదన్న భ్రమలో ఉంటారని, కాని డ్రగ్స్ ఒకసారి వినియోగించిన తరువాత మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారడానికి ఎంతో సమయం పట్టద న్నారు. తోటి స్నేహితులు ప్రోద్భలం తోనో, డ్రగ్స్ తీసుకొంటే ఏవిధమైన ఆనందాన్ని అనుభూతిని పొంద వచ్చునో తెలుసు కోవాలన్న ఆసక్తి, స్నేహితులు హేళన చేస్తారనో, చులకనగా చూస్తారన్న భావనతోను వారి ఒత్తిడికి తలొగ్గి, మాదక ద్ర వ్యాలను సేవించడం, వాటికి అలవాటువడి, చివరకు బానిసలుగా మారుతారన్న వాస్తవాన్ని యువత గుర్తించ లేకున్నారన్నారు. గంజాయి అక్రమ రవాణా మరియు సేవించే వారి పట్ల జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతూ ఇంటిలిజెన్స్ సమాచారంతో శాఖల స మన్వయంతో మాదకద్రవ్యాల నిరోధక చర్యల ద్వారా విద్యా ర్థుల ఉజ్వల భవిష్యత్తు కు మార్గం సుగమం చేయడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో షేక్ సలీం బాషా డిఆర్డిఏ పిడి శివశంకర్ ప్రసాద్ ఏపీ డి రాంబాబు ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రసాద్ తదితరులు పాల్గొ న్నారు



# మాధవరం అభివృద్ధికి కృషి:ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 24:**మాధవరం గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. మంగళవారం మండల పరిధిలోని మాధవరంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. మాధవరంలో 92.5 ఎకరాలు నిరార్ధక భూమి ఉందని తెలిపారు. మా భూమిని ఆన్లైన్ చేయాలని తెలిపారు. రాష్ట్రంలో 13,330 రెవెన్యూ సదస్సులు గతంలో జరిగాయని చెప్పారు. మాధవరంలో కనీస సౌకర్యాలు లేవని ఎమ్మెల్యే చెప్పారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 40 లక్షల రూపాయలతో మాధవరం నుండి జగన్నాధపురం వరకు రోడ్డు నిర్మిస్తున్నామని తెలిపారు. ఎర్రకాలువ పరివాహక ముంపు ప్రాంత రైతుల కోసం ఇన్పుట్ సబ్సిడీ ఇస్తున్నామని చెప్పారు. 9.84 లక్ష రూపాయలు తో ఎర్రకాలువగట్లు పటిష్టం చేస్తున్నామని చెప్పారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్కు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారని ఎమ్మెల్యే వివరించారు. కాలువ గట్లు పటిష్టం చేస్తున్న సమయంలో పరిసర ప్రాంతాలను రైతులు దగ్గరుండి చేయించుకోవాలని కోరారు. గతంలో ఎమ్మెల్యేగా పని చేసిన వ్యక్తి ఈ గ్రామంలో 70 లక్షల రూపాయలు మంచం తీసుకుని మట్టి అమ్ముకున్నారని విమర్శించారు. ధాన్యం కొనుగోలు విషయంలో జాయింట్ కలెక్టర్ చేసిన కృషిని ఎమ్మెల్యే అభినందించారు. తాడేపల్లిగూడెంలో ఆర్డీవో భవనం నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఎడ్యుకేషన్ హబ్ గా ఉన్న తాడేపల్లిగూడెంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, త్వరలో పట్టణానికి ఎయిర్పోర్ట్ రాబోతోందని చెప్పారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న రెవెన్యూ సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. మాధవరం, నందమూరు,మారంపల్లి, జగన్నాధపురం గ్రామాలు ఎర్రకాలువ ముంపు వల్ల పంటలు కోల్పోతున్నారని చెప్పారు. ఇన్పుట్ సబ్సిడీ ఇప్పించడానికి ఎమ్మెల్యే శ్రీనివాస్ కృషి చేస్తున్నారని చెప్పారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు కూడా ఈ ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ఈ సదస్సులో కూటమి నాయకులు అడపా ప్రసాదు, పాలూరు వెంకటేశ్వరరావు, సర్పంచ్ ముప్పిడి సూర్యకుమారి, వర్తనపల్లి కాశి కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## సి.ఎం .సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట, పెన్ పవర్ ,డిసెంబర్ 24:**వైద్యం ఖర్చుల రీఎంబర్స్మెంట్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను మంగళవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వగృహం వద్ద పలువురు లబ్ధిదారులకు అందజేశారు.వీరిలో వాడపాలెంనకు చెందిన గాదం వి.వి.ఎం.యు .వినయ్ కార్తీక్ కు 20వేల రూపాయలు, ?కడియం సుహాస్ అన్విత్ కు 1లక్ష8వేల5వందల20రూపాయలు, రావులపాలెంనకు చెందినమిరియాల బాలాజీ బాబు కు 49వేల3వందల95రూపాయలు, గోపాలపురానికి చెందిన వంగా శ్రీను కు 38వేల8వందల95రూపాయలు మొత్తం వెరసి 2లక్షల16వేల8వందల10రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు బులితాత,మైగాపుల గురవయ్య,పప్పుల కొత్తయ్య,బండారు వీరబాబు ,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హంసవాహిని స్కూల్ విద్యార్థుల దాతృత్వం



**తాళ్ళపూడి, పెన్ పవర్, డిసెంబర్ 24:**తాళ్లపూడిలోని హంసవాహిని ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు మరొక్కసారి తమ దాతృత్వం చాటుకున్నారు. స్కూల్ ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో తాళ్ళపూడిలోని 15 మంది వృద్దులకు స్కూల్ విద్యార్థులు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్కూలు ప్రధానోపాధ్యాయులు పరస ప్రభాకరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఈ విధమైన దాతృత్వం కలిగి ఉండాలని తెలిపి, విద్యార్థులను అభినందించారు. సేవాగుణం అనేది విద్యార్థి దశ నుండి అలవాటు చేసుకోవాలని, వారు ఇంకా అనేక సేవా కార్యక్రమాలు చేయాలని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఈ సందర్భంగా అన్నారు.

## జాలిపూడి పంచాయతీ లో స్వచ్ఛ లక్ష్యానికి తుప్పు!





**ఏలూరు డిసెంబర్ 24 పెన్ పవర్:** స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో 2017-18లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం మండలంలోని పంచాయతీలకు రిక్షాలు మంజూరు చేసింది. మేజర్ పంచాయతీలకు ఐయి దారు, మైనర్ పంచాయతీలకు రెండు మూడు రిక్షాలు అందించారు మండల పరిధిలో 15 పంచాయతీలకు 50 వరకు పంపిణీ చేశారు. పాటిశుద్ధ్య కార్మికులకు ఉపాధితో పాటు పని భారం తగ్గించే యోచనతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పనులు సజావుగా సాగాయి. తర్వాత ప్రభుత్వం మారడంతో గ్రామాలకు అందించిన రిక్షాలు పాత ఇనుప కొట్టుకుపోగా, మిగిలినవి ఆయా గ్రామాల్లోని సచివాలయాలు, రహదారుల పక్కన ఎండ వాళ్లను తడిసి, తుప్పు పట్టి ఎందుకు పనికిరాకుండా పోతున్నాయి.బ్యాటరీ వాహనాలది అదే పరిస్థితి. బ్యాటరీలు పాడైనా, వాహనాలు మరమ్మతులకు గురైతే మరమ్మత్తులు చేయించకుండా పక్కన పెట్టి, అద్దే ట్రాక్టర్లతో పారిశుద్ధ్యన్ని సేకరించడంతోపాటు, సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించడానికి రు. లక్షల్లో ఆర్థిక సంఘం నిధుల నుండి చెల్లింపులు చేశారు.

## జగ్గంపేటలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



హాజరైన జిల్లా టిడిపి అధ్యక్షులు నవీన్

**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 24:** స్థానిక జ్యోతుల నెహ్రూ కాలనీలో గల జీసస్ ప్రేయర్ చర్చ్ లో మంగళవారం జగ్గంపేట మండలం పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ వెలిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు ప్రారంభించారు. అనంతరం మండలంలోని దైవజనులకు నూతన వస్త్రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ప్రపంచమంతా చేసుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అన్నారు. క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ ఏప్రిల్ నెలకు పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దైవజనులకు గౌరవ భృతి కల్పించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, వేములకొండ జోగారావు, నీలం శ్రీను, బోండా రాజేష్, వెలిశెట్టి బుజ్జి, మండల పాస్టర్స్ అసోసియేషన్స్ సెక్రెటరీ సాంబేరపు ఎలీషా రాజు, ఆశీర్వాద్ రియల్ ఎస్టేట్ కేఎస్ రాజు, ఐ.సుదర్శన్, జాషువా శామ్యూల్, చిత్రపు యోహాన్, ఎస్వీ ప్రసాద్, కే జాన్ డానియల్, కొప్పున జాషువా తదితర దైవజనులు పాల్గొన్నారు.

## బిఎల్ఓ లకు చెల్లించాల్సిన గౌరవ వేతనం నిధుల విడుదల పట్ల హర్షం

**తాళ్ళపూడి, పెన్ పవర్, డిసెంబర్ 24:** గత మూడు సంవత్సరాలుగా బూత్ లెవెల్ అధికారులకు రావలసిన గౌరవ వేతన నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం పట్ల గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు జి.గణేష్ హర్షం వ్యక్తం చేశారు. ఇవి త్వరలోనే వారి ఖాతాలకు జమ అవుతాయని తెలిపారు. మూడేళ్లగా ఎన్నో వినతులు చేసినప్పటికీ పట్టించుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో నిధులను విడుదల చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఆవిష్కృతంగా ఉన్న సచివాలయ ఉద్యోగుల సమస్యలపై స్పందించి, పరిష్కారం చూపాలని కోరారు.



## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి-జగ్గంపేట సీఐ



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 24:** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ సూచించారు. మంగళవారం జగ్గంపేట పోలీస్ సర్కిల్ పరిధిలో జగ్గంపేట సీఐ ఆధ్వర్యంలో జగ్గంపేట ఎస్సై రఘునాధరావు, గండేపల్లి ఎస్సై శివ నాగబాబు, సిబ్బంది హెల్మెట్లు ధరించి ర్యాలీ చేపట్టారు. హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య తగ్గించాలని నినాదాలు చేశారు. హెల్మెట్ల వాడకంతో ప్రమాదం జరిగిన సమయంలో ప్రాణాపాయం తప్పుతుందన్నారు. వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆదాయాలపైనే శ్రద్ధ.. సౌకర్యాలపై అశ్రద్ధ





**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్:24** :సీతానగరం మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ల నిర్వహణలో ఆర్టీసీ నిర్లక్ష్యం అధికారం ఒకచోట అవసరాలు మరోచోట రాజానగరం నియోజకవర్గంలో ప్రధానమైన సీతానగరం ఆర్టీసీ బస్టాండ్ ఆదాయం ఉన్న అధికారుల అనాలోచిత నిర్వహణలతో సీతానగరం బస్టాండ్ ల నిర్వహణలో అలసత్వం వల్ల ప్రజలు అవస్థలు పడుతున్నారు, దశాబ్దాల కాలంగా మండలంలో పరిధిలోని ఆర్టీసీ అధికారులు ఆదాయాలపై ఉన్న శ్రద్ధ అభివృద్ధి పై లేకపోవడం ప్రయాణికులకు శాపంగా మారుతోంది. మండలంలో ఉన్న బస్టాండ్ నిత్యం వందలాది ప్రయాణికులు ఉద్యోగులు ప్రయాణిస్తూ ఉంటారు, అటువంటి బస్టాండ్ కు సౌకర్యాలైన త్రాగునీరు మరుగుదొడ్ల నిర్వహణ కరువై మహిళలకు వృద్ధులు అవస్థలు పడుతున్నారు రాత్రి వేళల్లో విద్యుత్ దీపాలు వెలగ చీకటి కార్యకలాపాలకు నిలయంగా మారుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, జిల్లాస్థాయి అధికారులు ఆర్టీసీ అధికారులు స్పందించి తక్షణమే అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు,

## పీసా చట్టంపై అవగాహన సదస్సులు



**జీలుగుమిల్లి, పెన్ పవర్, డిసెంబర్ 24**

గ్రామాలలో పలు సమస్యలపై నిర్ణయాలు తీసుకొని తీర్మానం చేస్తే అధికారులు దానిని అమలు చేస్తారని పోలవరం ఎమ్మెల్యే చి రి బాలరాజు అన్నారు. మంగళవారం వంకా వారి గూడెం పంచాయతీ కార్యాలయం వద్ద పీసా చట్టం పై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిసా చట్టం ఒక బలమైన చట్టం అని అన్నారు. సంప్రదాయాలు, ఆచారాలు, సమాజ వనరులు ప్రజల మధ్య వివాదాలను పరిష్కరించుకోవడానికి ఈ చట్టం ఎంత ఉపయోగపడుతుంది అన్నారు. రాజ్యాంగం లోని నిబంధనలకు అనుగుణంగా పీసా చట్టాలను అమలు చేయవచ్చని అన్నారు. గ్రామాలలో ఉండే ప్రతి ఒక్కరు పీసా చట్టంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కూటమి ప్రభుత్వం గ్రామ సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటుందని అన్నారు. మండలంలోని 12 పంచాయతీలలో పీసా చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసిల్దారు సిల్వీవా జోజి, ఎంపీపీ కే పోచమ్మ, బిజెపి ఏలూరు జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాదు, బిజెపి మండల అధ్యక్షులు కొండపల్లి ప్రసాదు, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, నోడల్ అధికారులు ఎంఈఓ 1 కే శ్రీనివాసరావు, ఎంఈఓ 2 ఎస్ బుచ్చయ్య, పి ఆర్ ఏ ఈ వి రామానుజం, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 24 :** జగ్గంపేట పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు. ఈ మంగళవారం జరిగిన కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ హాజరై స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 500 మంది భోజనాలు స్వీకరించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గత మూడు నెలల నుంచి ఈ డొక్కా సీతమ్మ కాంటీన్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఆకలి అని అడిగిన వాళ్లకు లేదు అనకుండా డొక్కా సీతమ్మ అన్నం పెట్టేవారన్నారు. డొక్కా సీతమ్మను పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమం లో రాజనాల శ్రీను, సూరపురెడ్డి నరేష్, మాదారపు వీరబాబు, సత్తి సోమరాజు, కాకిలేటి బాబ్జి, కాయల మణికంఠ, గంధం శ్రీనివాస్, గుంటముక్కల చిన్న, రేవూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఏపిటీఎఫ్ జిల్లా అధ్యక్షులు దుర్గారావుకి కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి పరామర్శ



**తాళ్ళపూడి, పెన్ పవర్, డిసెంబర్ 24:** ఏపిటీఎఫ్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు తల్లి దున్నా వీరమ్మ(102) శుక్రవారం రాత్రి మరణించారు. స్థానిక శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు సోమవారం రాత్రి దుర్గారావును పైడిమెట్టలోని స్వగృహంలో పరామర్శించి దుర్గారావు తల్లికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గారావు కుటుంబానికి ఆదరణ మాటలు అందించారు. ఉపాధ్యాయ ఉద్యమంలో దుర్గారావు ఇంకా ముందుకు వెళ్లాలని, ఉపాధ్యాయ సమస్యలను ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని కోరారు. తన కుటుంబాన్ని పరామర్శించిన ఎంఎల్ఏ ముప్పిడికి దుర్గారావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి పోరుబాట కరపత్రాలు ఆవిష్కరణ



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 24:** జగ్గంపేట పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త తోట నరసింహం ఆదేశాల మేరకు వైసిపి పోరుబాట కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగ్గంపేట మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా మాట్లాడుతూ, కరెంట్ చార్జీలను తగ్గిస్తామని, అబద్ధపు హామీలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచేలా కరెంటు చార్జీలను పెంచేస్తుందన్నారు. వైసీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈనెల 27వ తేదీన జగ్గంపేట పట్టణంలోని కోనేటి వీధి నుండి ఎలక్ట్రికల్ డిఇ ఆఫీస్ వరకు జగ్గంపేట నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోట నరసింహం ఆధ్వర్యంలో పోరు బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జగ్గంపేట టౌన్ ప్రెసిడెంట్ కాపవరపు ప్రసాద్, వరుపుల సూరిబాబు, గుర్రం మహాలక్ష్మి, భూమాడ గణపతి, జగ్గంపేట నియోజకవర్గం వైయస్ఆర్ సోషల్ మీడియా కన్వీనర్ వెంకటరమణ, బోడ విజయ్ కుమార్, తుమ్మలపల్లి ప్రభాకర్ రావు మాస్టర్, నకిరెడ్డి విష్ణు, నకిరెడ్డి ప్రసాద్, గాది కృష్ణ, గిడియాల పెద్ద కాపు, సాపిరెడ్డి సత్తిబాబు, పలపాటి రాజు, పైలా చైతన్య, గనిశెట్టి పార్వతీశ్వరరావు, దూండ్రు లావరాజు, కాపవరపు సుబ్రహ్మణ్యం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఫిషర్ మేన్ సొసైటీ సమావేశం నిర్వహించిన డిఎస్పి వై.గోవింద్



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 23:** బొబ్బిర్లంక,ధవలేశ్వరం గ్రామాలకు చెందిన ఫిషర్ మేన్ సొసైటీ సభ్యులతో మంగళవారం కొత్తపేట డిఎస్పి వై.గోవింద్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రావులపాలెం రూరల్ సిఐ సి హెచ్. విద్యాసాగర్,ఆత్రేయపురం ఎస్ ఐ ఎస్. రాము పాల్గొన్నారు. ఈ సమావేశంలో డిఎస్పి వై గోవింద్ మాట్లాడుతూ
గోదావరి నదిలో చేపల,రొయ్య వేటకు వెళ్లే వారు శాంతియుతంగా వారి పరిధిలో మేరకు రొయ్య సీడ్ పట్టుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య ఉన్నట్లయితే మాకుతెలియపరచాలని కొత్తపేట డిఎస్పి వై.గోవింద్ సూచించారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించిన ఎమ్మెల్యే నల్లమిల్లి దంపతులు...



**అనపర్తి,పెన్ పవర్,డిసెంబర్ 24.** అనపర్తి ఎమ్మెల్యే కుమారుడు దేశం పార్టీ ఇన్చార్జి నల్లమిల్లి మనోజ్ రెడ్డి నిశ్చితార్థ వేడుకలకు పురస్కరించుకుని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి సన్నిధిలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 25వ తేదీన హైదరాబాదులో జరిగే నిశ్చితార్థ వేడుకలకు
సోమవారం సాయంత్రమే రామకృష్ణారెడ్డి దంపతులు తమ సమీప బంధువులతో పయనమయ్యారు. సోమవారం రాత్రి విజయవాడలో బస చేసి మంగళవారం వేకువజామున అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి వేదాశీర్వచనాన్ని పొంది హైదరాబాద్ పయనమయ్యారు. వారి వెంట బంధువులు అభిమానులు ఉన్నారు.

# సైబర్ నేరాల మీ జీవితాలను నాశనం చేస్తాయి...

### సైబర్ నేరాల అడ్డుకట్టపై అవగాహన కార్యక్రమంలో సి ఐ, ఎస్ ఐ లు...



**అనపర్తి,పెన్ పవర్,డిసెంబర్ 24.**
రాత్రికి రాత్రే ధనవంతులుగా మారిపోవడానికి తప్పుడు మార్గాలను ఎన్నుకునే యువత అందుబాటులో ఉన్న సాంకేతికని వాడి సైబర్ నేరాలకు వడి కడుతున్న వారి జీవితాలు చట్టపరంగా ఇబ్బందుల్లో పడి పోతారని అనపర్తి సీఐ ఎస్ఐలు సుమంత్ శ్రీను నాయక్ లు పేర్కొన్నారు. జిబిఆర్ కళాశాలలో సైబర్ నేరాల కట్టడిపై అవగాహన సదస్సు ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం నిర్వహించారు. అనపర్తి పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలో జిబిఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సును అనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వి కే వి ఎల్ సుమంత్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీను నాయక్ లు సదస్సును ప్రారంభించారు. ముఖ్యంగా సైబర్ నేరాలు పట్ల ప్రజల యువత అప్రమత్తంగా ఉండాలని, సులభంగా డబ్బు సంపాదించాలని దురుద్దేశంతో మన దేశంలో సైబర్ నేరాలు ఎక్కువ అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వారిని ఉదారంగా వదిలేస్తే దేశఆర్థిక భద్రత కు ముప్పు వాటిల్లుతుంది అని తెలియజేసినారు. సోషల్ మీడియా పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అనవసరమైన లోన్ యాప్లకు దూరంగా ఉండాలని యువతకు వివరించారు. ఈ సదస్సులో సైబర్ క్రైమ్ పరిశోధకులు మహేష్ ,సురేష్ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ పీ అబ్బాయి రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి ఆర్ ఎల్ స్వామి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ లు సిహెచ్ ఆనందరావు, పీవీ వెంకటేశ్వరరావు, కే రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ,పోలీసు సిబ్బంది రైటర్ సురేష్, వెంకటలక్ష్మి అధ్యాపకులు గిరి, భాస్కర్, దేవి నాయక్ లు పాల్గొన్నారు.

## శ్రీ జగన్మోహిని కేశవ స్వామిఆలయం సన్నిధి లో ధనుర్మాసం ప్రాతః కలర్చన



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 23:**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోలసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న అతి పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి గోపాలస్వామిఆలయం స్వామివారి ఆలయ సన్నిధిలో ధనుర్మాసం సందర్భంగా మంగళవారం ప్రాతః కలర్చన నెల రోజులు పాటు కార్యక్రమం కొనసాగుతుందని ఆలయ అర్చక స్వాములు ఖండవల్లి శేషాచార్యులు అన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పొద్దుటూరు గ్రామానికి చెందిన జి.సుబ్బారాయుడు, రామలక్ష్మి దంపతులు, కీర్తిశేషులు అయినటువంటి సోమయ్య లక్ష్మీ దేవమ్మ జ్ఞాపకార్థం అన్నదాన పథకానికి 5116 రూపాయలు అందించారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారి ఎ.శ్రీనివాసు స్వామి వారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం



శేష వస్త్రంతో సత్కరించారు .

## క్రికెట్ ప్రీమియర్ లీగ్ లో విజేత జెపిటి సూపర్ జెయింట్స్





**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 24:** జగ్గంపేట శివారు కాపు కళ్యాణ మండపం గ్రౌండ్ లో మంగళవారం జగ్గంపేట ప్రీమియర్ లీగ్ సీజన్ 5 ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఫైనల్ మ్యాచ్ లో జేపీటీ సూపర్ జెయింట్స్ వర్సెస్ ఎస్ ఏలేవెన్ మధ్య పోటీ జరిగింది. ఈ మ్యాచ్ లో జేపీటీ సూపర్ జెయింట్స్ విజేత గా నిలిచింది. విజేత జేపీటీ సూపర్ జెయింట్స్ కి తుమ్మలపల్లి రమేష్ స్పాన్సర్ చేసిన రూ.10వేలు నగదు బహుమతి, ట్రోఫీ అందించారు. అలాగే రన్నర్స్ కి ట్రోఫీ, బెస్ట్ బ్యాట్స్ మేన్, బెస్ట్ బౌలర్, మ్యాన్ అఫ్ ది సిరీస్ ట్రోఫీస్ స్పాన్సర్ చేసిన పూర్ణిమ మొబైల్స్ సురేష్ అందజేశారు.

## అన్నధాతకు నీటి కష్టం-కడకు చేరని నీటి చుక్క





### పట్టించుకోని అధికారులు

**కొత్తపేట, పెన్ పవర్ ,డిసెంబర్24:** ఆ రైతులు విసిగిపోయారు రాజకీయ నాయకులు వెంట, అధికారులు వెంట, తిరిగి తిరిగి సమస్య పరిష్కారం కాకపోవడంతో వారే ఒక అడుగు ముందుకి వేసి తమ గ్రామంలో ఉన్న రైతుల దగ్గరకు వెళ్లి చంధాలు సేకరించి తమ సమస్యకు తాత్కాలిక పరిష్కారాన్ని స్వయంగా చేసుకున్నారు.వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం గానీ ప్రస్తుత ప్రభుత్వం గానీ ఇటువంటి నిరుపేద రైతుల సమస్యలు పట్టించుకున్న దాఖలాలు కనిపించటం లేదు. ప్రస్తుత ప్రభుత్వం నీటి సంఘాలకి ఇచ్చే ప్రాధాన్యత బడుగు బలహీన రైతుల సమస్యలపై ఎందుకు ధ్రుష్టిపెట్టడం లేదని రైతులు విమర్శిస్తున్నారు.ఎన్నికల ప్రసారాలలో గ్రామానికి వచ్చి అన్నదాతలు పై కపట ప్రేమ చూపిస్తూ ఓట్లు కోసం వారు ఇచ్చే హామీలు తుంగలో తొక్కి, రైతుల నోట మట్టి కొడుతున్నారని, స్థానిక నాయకులకు ఈసమస్య తెలిసినా కనీసం మా సమస్యను అధిష్టానానికి తీసుకెళ్లే చొరవ చూపడంలేదని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.కొత్తపేట మండలం బిళ్లకుర్రు గ్రామం కముజువారిపాలెం అమలాపురం ప్రధాన పంట కాలవ నుండి గ్రామం మీదుగా సుమారుగా 100 హెక్టార్లకు నీరునందించే నీటి డ్యామ్ కు సంబంధించిన సిమెంటు తూరలు పగిలిపోయి, సేద్యపు నీరు వృధాగా డ్రైనేజీలో కలిసిపోతున్నది. సుమారుగా 10 సంవత్సరాల నుండి ఉన్న ఈ సమస్య పై గతంలోఎన్నోసార్లు ఇరిగేషన్ అధికారులకు, పాలకులకు ఈ విషయాలు చెప్పినామని



పరిష్కారానికి ఎవరైనా సహాయం చేస్తారని ఎదురు చూసి ఎదురుచూసి ఫలితం లేక వారే సంఘం లో చిన్న చిన్న రైతులు దగ్గరకు వెళ్లి ఛందాలు వసూలు చేసుకుని శిథిలమైన స్థానంలో కొత్త సిమెంటు తూరను ఏర్పాటు చేసుకున తాత్కాలిక పరిష్కారాన్ని చేసుకున్నామని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం, నాయకులు,అదికారులు మా సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని రైతులు ప్రాధేయ పడుతున్నారు.

## పేకాట స్థావరం పై దాడి

**జీలుగుమిల్లి ,పెన్ పవర్, డిసెంబర్ 24 :** పేకాట స్థావరంపై దాడి చేసి ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు జీలుగుమిల్లి ఎస్ఐ పి నవీన్ కుమార్ తెలిపారు. మంగళవారం లక్ష్మీపురం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న సమాచారం రావడంతో సిబ్బందితో దాడి చేసినట్లు తెలిపారు. దాడిలో 4 వేల ఐదు వందలు రూపాయలు నగదు, ఐదు మోటర్ సైకిల్లు ,ఆరు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు .మండలంలోని ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ఎక్కడున్నా సరే.. చెంతకే సేవలు..





**పంచాయతీల్లో పన్నుల చెల్లింపులలో అక్రమాల నియంత్రణకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ప్రతిఏటా పన్నుల రూపంలో సమకూరే సాధారణ నిధులు కొన్నిచోట్ల దుర్వినియోగం అయ్యే ఆస్కారం ఉంది. గత ప్రభుత్వం ప్రతి పంచాయతీల్లో స్కానర్లు ఏర్పాటు చేసింది. క్షేత్రస్థాయిలో స్థానికులకు వీటిపై అవగాహన కల్పించకపోవడంతో ఆ విధానం అటకెక్కింది. తాజాగా కూటమి ప్రభుత్వం డిజిటల్ లావాదేవీల అమలుకు శ్రీకారం చుట్టింది.**
**సాంకేతికతతో ప్రపంచమే ఓ కుగ్రామంగా మారింది. ఉన్నత చదువులు చదవడానికి, ఉపాధి అవకాశాలకు, పలువురు ఇతర దేశాలకు వెళ్తున్నారు. అయినప్పటికీ జన్మభూమి పై మమకారం మాత్రం వీడడం లేదు. తమ మూలాలు ఉన్నచోట వారసత్వంగా సంక్రమించే ఇల్లు, ఆస్తులు ఉండాలని భావిస్తున్నారు. ప్రతి ఏటా వాటికి సంబంధించిన పన్నులు సైతం చెల్లిస్తున్నారు.**

**ఏలూరు డిసెంబర్ 24 పెన్ పవర్ :** ఎక్కడో ఉంటూ పన్నులు, ఇతరత్రా పనులను చక్కబెట్టుకోవాలి అంటే, కొన్ని ఇబ్బందులు అనివార్యమయ్యేవి. ఈ నేపథ్యంలో ప్రపంచంలో ఎక్కడ జీవిస్తున్నా, సొంత ఊరిలోని ఇంటితోపాటు ఇతర భవనాలకు ఇకనుంచి నేరుగా ఆన్ లైన్ లోనే ఆస్తి పన్ను పెల్లించే సేవలను జనవరి నెల నుంచి అందుబాటులోకి తెచ్చేందుకు ఓటమి ప్రభుత్వం స్వర్ణ పంచాయితీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని భీమడోలు పంచాయతీ కార్యదర్శి కే తనుజ తెలిపారు. ఇందుకోసం గ్రామాల్లోని నివాసాలతో పాటు, ఇతర భవనాలకు నెల రోజులుగా పన్ను వివరాలను స్వర్ణ పంచాయతీ వెబ్ సైట్ లో నమోదు ప్రక్రియ దుర్గ సాగుతుందన్నారు. ప్రజలు ఇళ్ల పన్నులు సక్రమంగా చెల్లిస్తే పంచాయతీల్లో పలు అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు.

**32 రికార్డుల్లో నమోదు :**
డిజిటల్ సేవల కోసం 32 రికార్డుల్లో వివరాలను అంతర్జాలంలో నమోదు చేస్తున్నామన్నారు. ఉదాహరణకు ఒక ఇంటిని తీసుకుంటే ఇంటి యజమాని పేరు, నివాసిత గృహం పొడవు వెడల్పు, సరిహద్దులు, చెల్లించాల్సిన వివిధ రకాల పనులు ఇందులో పొందుపరచడం జరుగుతుందన్నారు. ఈ సేవలు అందుబాటులోకి వస్తే, ప్రజలు గ్రామపంచాయతీ కార్యాలయాలకు వెళ్లకుండా, నేరుగా ఎక్కడి నుంచైనా పనులు చెల్లించే సదుపాయం చేకూరుతుందన్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన అనంతరం అంతర్జాలంలో పనులు చెల్లింపుల విధానం ప్రారంభమవుతుందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భీమడోలు పంచాయతీలో ఉన్న వివరాలను ప్రభుత్వం రూపొందించిన స్వర్ణ కవచ్ వెబ్ సైట్ లో పంచాయతీ సిబ్బంది నిక్షిప్తం చేస్తున్నారన్నారు. వస్త్రాల ఆధారంగా ఈ ప్రక్రియ జరుగుతోందని, ఈ ప్రక్రియ పూర్తయిన అనంతరం చెల్లింపులను ఆన్ లైన్ ద్వారానే ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందన్నారు. దీంతో అక్రమాలకు అవకాశం లేకుండా, సేవల్లో పారదర్శకత వస్తుందన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ




**జీలుగుమిల్లి ,పెన్ పవర్, డిసెంబర్ 24 :** పోలవరం నియోజకవర్గంలోని వివిధ రకాల ఆరోగ్య సంబంధిత వ్యాధితో బాధపడుతున్న 12 మంది బాధితులకు సుమారు 17 లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేసినట్లు పోలవరం ఎమ్మెల్యే చి రి బాలరాజు తెలిపారు. మంగళవారం బర్రింకలపాడు ఆయన నివాసం వద్ద చెక్కులు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఏ ఇబ్బందులు ఉన్నా ఆదుకుంటుందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో పోలవరం నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎక్కువగా ఇచ్చిన ఘనత మనదేనని అన్నారు .ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, కొయ్యలగూడెం జనసేన మండల అధ్యక్షులు తోట రవి ,ఉపాధ్యక్షులు అల్లం సత్తిరాజు, నాయకులు సరిపెల్లి సత్యనారాయణ రాజు, దాకారపు మధు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణాలు గడువులోగా పూర్తి చేయాలి



### మంత్రి వాసంశెట్టి సుభాష్

**రామచంద్రపురం పెన్ పవర్ డిసెంబర్ 24 :** రామచంద్రపురం నియోజవర్గంలోని రోడ్ల నిర్మాణాలు వచ్చే సంక్రాంతిలోగా పూర్తి చేయాలని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అధికారులు ఆదేశించారు. మంగళవారం రామచంద్రపురంలో మంత్రి సుభాష్ పంచాయతీ రాజ్, మరియు ఆర్ అండ్ బి అధికారులతో రోడ్ల నిర్మాణ పురోగతిపై సమీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శిథిలావస్థలో ఉన్న రోడ్లతో పాటు, కొత్త రోడ్లు నిర్మాణం వచ్చే సంక్రాంతి నాటికి పూర్తి అయ్యేలా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటికే పురోగతిలో ఉన్న రోడ్లు, నూతన ప్రతిపాదనలు వెరసి కోట్లాది రూపాయలు హెచ్చించినట్టు తెలిపారు. ఆర్ అండ్ బి పరిధిలో రూ.7.86 కోట్లతో 87 కిలోమీటర్ల మేర 23 పనులు జరుగుతున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. ఇవి కాకుండా రూ.3.5 కోట్లతో తిప్పరాజుపాలెం నుంచి కాజులూరు రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. అలాగే కాజులూరు మండలంలో 27 పనులకు సంబంధించి 9 పనులు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. బీటీ రోడ్ల నిర్మాణం కోసం రూ.30.5 కోట్లతో 35.95 కిలోమీటర్ల మేర రోడ్లు నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపామని నిధులు మంజూరయ్యేలా చర్యలు గైకొనాలని మంత్రి సుభాష్ ను కోరారు . అలాగే పల్లె పండుగ కార్యక్రమంలో రూ. 3.34 కోట్లతో 5.92 కిలోమీటర్ల సిమెంట్ రోడ్ల నిర్మాణానికి, 0.53 కిలోమీటర్ల మేర డ్రైన్స్ నిర్మాణం కోసం పనులు చేపట్టామని, వీటిలో 9 పనులు పూర్తయినట్లు తెలిపారు. అలాగే రామచంద్రపురం లో రూ.3.9 కోట్లతో 7.6 కిలోమీటర్లు పనులు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. గంగవరం మండలంలో రూ.1.17 కోట్లతో 24 పనులు 2.69 కిలోమీటర్ల మేర పనులు జరుగుతున్నాయని వివరించారు. ఇవి కాకుండా రామచంద్రపురం, గంగవరం మండలంలో రూ. 7.2 కోట్లతో 67 పనులకు ప్రతిపాదనలు పంపా మ న్నారు. త్వరలోనే పనులన్నీ పూర్తవుతాయని మంత్రి సుభాష్ కు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ పనులు వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిప్యూటీ ఈ ఈ సత్య శ్రీనివాస్, డిప్యూటీ ఈఈ ఏ ఎస్ ఎన్ బాబు, డి ఈ ఈ సూర్యనారాయణ,జెఈ లు భవాని శంకర్, వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ బి డిఈ కామేశ్వరరావు, జెఈ లు ప్రసన్న, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## అలెర్ట్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో దోమతెరలు పంపిణి





**చింతూరు, పెన్ పవర్, డిశంబర్ 24:**అలెర్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ సేవా కార్యక్రమాలలో భాగంగా, గిరిజన గ్రామాలలో 3000 దోమతెరాలు పంపిణి చేసారు. చింతూరు మండలం లోని కొండపల్లి, చిన్నసీతానపల్లి, రమన్నపాలెం, తులసిపాక, చొప్పలి, రామవరం, గ్రామాలకు సుమారుగా 510 కుటుంబ లకి దోమతెరలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మడివి రాజు, ఉపాధ్యక్షులు తీగల రవి, కుర్సం ప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షులు చిన్న రెడ్డి, సురేష్ చౌదరి, అసిఫ్ తమ్మయ్య, వెంకటలక్ష్మి, గ్రామస్తులు వంజం సీత్తయ్య, వంజం పోదయ్య, శ్యామల ముత్తయ్య, పాల్గొనడం జరిగింది.

## 12 మందిపై బైండోవర్ కేసులు నమోదు



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 24:** జగ్గంపేట, కిర్లంపూడి ,గండేపల్లి మండల గ్రామాల్లో ఎవరైనా కోడిపందాలు, గుండాట, పేకాట, బొమ్మ బొరుసు, క్రికెట్ బెట్టింగ్ మరియు ఇతర జూద క్రీడలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం జగ్గంపేట సర్కిల్ పరిధిలో 12 మందిపై తహసిల్దార్ రమేష్ ఆధ్వర్యంలో బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. యువత సాంప్రదాయ క్రీడలైన కబడ్డీ, వాలీ బాల్ వంటి ఆటలు ఆడాలని జూదాల జోలికి వెళ్ళకూడదన్నారు.

## రైస్ మిల్లర్లు జిల్లాకు మంచి పేరు తేవాలి: జెసి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,డిసెంబరు 24:** రైస్ మిల్లర్లు జిల్లాకు మంచి పేరు వచ్చేలా వ్యాపార లావాదేవీలను నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన తాడేపల్లిగూడెం మండలం ఎల్.అగ్రహారం శ్రీనివాస ఆగ్రో రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీఎంఆర్ ఎంత, డెలివరీ ఇచ్చింది ఎంత అని ప్రశ్నించారు. ఏ, బి రిజిస్టర్ లలో బియ్యం, ధాన్యం నిల్వ లెక్కలను, ఫోర్ట్ ఫైడ్ రైస్ కెన్నెల్స్ ను పరిశీలించారు. టెక్స్ మిల్లింగును క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లుకు అనుబంధంగా ఉన్న గోడౌన్లో ధాన్యం నిల్వలను, మిల్లింగ్ అనంతరం వచ్చిన తౌడును పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిడిఎస్ రైస్ అక్రమ రవాణా పై రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్ గా పనిచేస్తుందని, జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో పిడిఎఫ్ రైస్ అక్రమ రవాణా జరగకూడదని సూచించారు. రైతు పండించిన పంట ఎట్టి పరిస్థితుల్లో నష్టపోకూడదని, ఇప్పటికే ప్రభుత్వం నిబంధనలను కొంతమేర సడలిస్తూ ఆదేశాలను ఇవ్వడం జరిగిందన్నారు. దీనికి అనుగుణంగా మిల్లర్లు సహకరించి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీలో ఆర్డీవో ఖతీబ్ కౌశల్ భానో, తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్, తదితరులున్నారు.

## క్రిస్మస్ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 24:**క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో ఖతీబ్ కౌసర్ బనో సమక్షంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీస్తు బోధించిన నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమన్న వాక్యాన్ని ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. క్రిస్మస్ పండుగను విశ్వాసులు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలన్నారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రిస్మస్ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 24:**క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో ఖతీబ్ కౌసర్ బనో సమక్షంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీస్తు బోధించిన నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమన్న వాక్యాన్ని ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. క్రిస్మస్ పండుగను విశ్వాసులు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలన్నారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సందడిగా సెమీ క్రిస్మస్ సంబరాలు





**అమలాపురం టౌన్, పెన్ పవర్, డిసెంబర్ 24:**
స్థానిక పట్టణం నందుగల భాష్యం స్కూల్లో క్రిస్మస్ వేడుకలు కనుల పండుగగా నిర్వహించారు. పిల్లలు పాడిన క్రిస్మస్ కారల్స్ , శాంతా క్లాజ్ , దేవదూతల వేషధారణలు, నాటకాలతో సందడి చేశారు
ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ జోనల్ ఇంచార్జ్ జె వి శ్రీనివాస్ మాట్లాడుతూ మనకున్న దాన్ని ఇతరులతో పంచుకోవడం, ప్రేమ, దయ, క్షమాగుణాన్ని అలవర్చుకోవాలని ఇతరులను గౌరవించడం సాయం చేయడం వంటి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు... ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ రవి, కే నాగశ్రీ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాల అమలుకు సహకార సంస్థలు బలోపేతం కావాలి: స్టేట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్.





**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 24:** కేంద్ర ప్రభుత్వం సహకార రంగంలో ప్రవేశపెట్టిన పథకాలు సమర్ధవంతంగా అమలు చేయడానికి రాష్ట్ర సహకార సంస్థలు బలోపేతం కావాలని స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ ఎల్ ఎన్ టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో సహకార సంఘ ఉద్యోగులు, రైతులతో ప్రత్యేక సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి కేంద్ర సహకార సంస్థ ఉభయ తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త డాక్టర్ ఎస్ ఎల్ ఎన్ టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర సహకార మంత్రిత్వ శాఖలో తీసుకున్న నిర్ణయాల్లో భాగంగా ఉభయ తెలుగు రాష్ట్రాల పరిధిలో సహకార సంఘాలను విస్తరించవలసిన అవసరం ఉందన్నారు. సహకార రంగ విస్తరణలో భాగంగా సంఘములు బలోపేతం కావడానికి వనరులను సమర్ధవంతంగా వినియోగించడానికి వివిధ సహకార సంఘాలు బలోపేతం కావలసిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో తీసుకోవలసిన జాగ్రత్తలను, సహకార సంఘాలను సమర్ధవంతంగా నడపడానికి నిర్వాహణలో ఆర్థిక క్రమశిక్షణ, కంప్యూట రైజేషన్వంటి పలు అంశాలను సిబ్బందికి వివరించారు. దేశవ్యాప్తంగా ఒక లక్ష మూడువేల నూతన మల్టీపర్పస్ ప్రాథమిక పరపతి సహకార సంఘాలు, ఒక లక్ష 6 వేల పాల ఉత్పత్తిదారుల సంఘాలు, 11వేల ఫిషరీస్ సహకార సంఘాలు రానున్న ఐదు సంవత్సరాల కాలంలో నాబార్డు ద్వారా ఏర్పాటు కానున్నవని డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిసిసిబి మేనేజర్ రవికుమార్, సూపర్వైజర్ నాగేంద్ర, ఏలేశ్వరం కో-ఆపరేటివ్ సొసైటీ సీఈవో జ్యోతుల నాగ సత్య శ్రీనివాస్, సంఘ రైతు సభ్యులు బంటుపల్లి సత్యనారాయణ గూనాపు అప్పలరాజు, గంధం కాశీ, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 24 :** గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డవలప్ మెంట్ అండ్ పంచాయతీరాజ్
కన్సల్టెంట్ శ్రీనివాస్ అన్నారు. పెద్దాపురం ఎంపీడీవో డి.శ్రీలలిత అధ్యక్షతన స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీలకు విడుదల చేస్తున్న నిధులను సద్వినియోగం చేసి పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. పంచాయతీకి వచ్చే 15వ ఆర్థిక సంఘం, జనరల్, జలజీవన్ మిషన్, ఎస్డీఎం నిధులతో గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. దేనికి ఏ నిధులు ఖర్చుపెడుతున్నారో రికార్డులు రూపొందించాలన్నారు. గ్రామాల్లో చేపడుతున్న పనుల వివరాలు, బిల్లుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని ఆయన తెలిపారు. అనంతరం మండల పరిధిలోని తిరుపతి గ్రామ పంచాయతీని ఆయన సందర్శించారు.

## సర్పంచ్ వనపల కాసులమ్మ అధ్యక్షతన పేసా గ్రామసభ

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 24:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయతీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ అధ్యక్షతన పేసా కమిటీ ప్రత్యేక గ్రామసభను స్థానిక గ్రామ సచివాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేసా కమిటీ యొక్క విశిష్టతను గురించి వక్తలు వివరించారు. పేసా చట్టం ద్వారా షెడ్యూల్ ఏరియాలో భూమి అన్యా క్రాంతం కాకుండా చూసే అధికారం కలదు అని, మత్తు పదార్ధముల వినియోగంపై నిషేధము లేదా అమ్మకంపై నియంత్రణ క్రమబద్ధీకరణ చేసే హక్కు ఈ చట్టానికి కలదు అని వివరించారు. గిరిజనుల హక్కుల పరిరక్షణకు ఈ చట్టం దోహదపడుతుందని వక్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాసులమ్మతో పాటు పిసా సెక్రటరీ లొంజా గణపతి, బాలరాజు, కూటమి నాయకులు కొండబాబు, వైసిపి నాయకులు రాజేష్, జనసేన పార్టీ నేత రఘువంశి తదితరులు పాల్గొన్నారు.

# ఆమదాల బంధ పీసా ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు దొర

**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 24:** మండలంలోని ఆమదాలబంధ పీసా ఉపాధ్యక్షుడిగా మాజీ సర్పంచ్ బిజెపి నాయకుడు కుంజం వెంకటేశ్వర్ల దొర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఆముదాల బంద సర్పంచ్ పాయం రాజులమ్మ అధ్యక్షతన జరిగిన దేశ గ్రామసభ లో మండల వ్యవసాయ అధికారి ఎన్నికల అధికారి కె విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు కార్యదర్శుల ఎన్నిక జరిగింది. గ్రామస్తులు అందరూ కలిసి వెంకటేశ్వర్లు దొరను, ఉపాధ్యక్షుడిగాను కార్యదర్శిగా చోడి ప్రదీప్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శి కృష్ణ స్వామి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 24 :** పెద్దాపురం పట్టణ పరిధిలోని స్థానిక సత్యసాయిబాబా మందిరంలో మంగళవారం శ్రీరామనామ సహిత హనుమాన్ చాలీసా పారాయణం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచారకులు, భగవద్గీత ప్రచార సేవా సమితి అధ్యక్షులు మల్లికార్జున స్వామి భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ హనుమంతుడు భక్తి, ధైర్యం, నిస్వార్థ సేవకు ప్రతీకని, అందుకే శ్రీరామచంద్రుడి పరమ భక్తుడు భగవంతుడు అయ్యాడన్నారు. సప్త చిరంజీవులలో హనుమంతుడు కూడా ఒకరని, శ్రీరామ నామం జపించిన ప్రతీ చోటా హనుమంతుడు కొలువై ఉంటాడన్నారు. హనుమంతుని ప్రసన్నం చేసుకునేందుకు హనుమాన్ చాలీసా పఠించడం ఉత్తమమైన మార్గమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో భగవద్గీత ప్రచార సేవా సమితి గౌరవాధ్యక్షుడు తాటికొండ వెంకటేశ్వరరావు, కార్యదర్శి సత్యకుమార్, గొర్రెల చిన్నారావు, గంధం రామకృష్ణ, తుట్టగుంట సత్య సుదర్శనరావు, డి. రత్నకుమారి, బి. ఉమామహేశ్వరి,అంబిక, శ్రీదేవి, బాదం బాబు, ఎర్రంశెట్టి వీరభద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## సంతృప్తికరమైన సత్వర పరిష్కారాలను ప్రజలకు అందించాలి



**జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా**

**కాకినాడ. పెన్ పవర్ డిసెంబర్ 24 :** ప్రజా విజ్ఞాపనల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) ద్వారా అందిన అర్జీలపై నాణ్యమైన, సంతృప్తికరమైన సత్వర పరిష్కారాలను ప్రజలకు అందించాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా జిల్లా అధికారులను కోరారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించే అంశాలపై జిల్లా అధికారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్ఓ జె.వెంకట్రావు, సిపిఓ పి. త్రినాద్ అధికారులకు జిల్లాలో పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కార ప్రగతి, మరింత మెరుగైన పరిష్కార సేవలు అందించేందుకు జిల్లా అధికారులు చేపట్ట వలసిన చర్యలపై వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ర్యాంకింగ్ ప్రధానంగా 5 పరామితులమీద నిర్ణయిస్తారని, ప్రజల నుండి అందిన అర్జీల సంఖ్య, నిర్దిష్ట కాలపరిధిలో పరిష్కరించిన అర్జీల సంఖ్య, అర్జీదారులకు సంతృప్తితో అందించిన నాణ్యమైన పరిష్కార సంఖ్య, ప్రజాప్రతినిధులు సూచించిన అంశాలపై పరిష్కారాలు, వాటిలో సంతృప్తి నందించిన పరిష్కారాలు అనే అంశాల ఆధారంగా జిల్లాలకు ర్యాంకింగ్ ఇస్తారన్నారు. జిల్లాలో పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కార స్థాయి 62.7 శాతంగా ఉందని, దీనిని మరింత మెరుగుపరచి రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంకింగ్ సాధించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ద వహించాలని కోరారు. అర్జీల పరిష్కారంలో నిర్ధేశించిన విధివిధానాలను సమగ్రంగా పాటించి, చేపట్టిన చర్యల సమాచారాన్ని, అర్జీదారునికి పరిష్కారం పై వివరించి తీసుకున్న ఫోటోలను ఆన్ లైన్ లో సక్రమంగా అప్ లోడ్ చేయాలని ఆయన ఆదేశించారు. అర్జీల పరిష్కార నాణ్యత, ఆర్జీదారుల సంతృప్తి సాధన, రిఓపెన్ చేసిన అర్జీలు అంశాలను జిల్లా అధికారులు ఆడిట్ చేసుకోవాలన్నారు. అర్జీల పరిష్కారాన్ని గడువు సమీపంచే వరకూ జాప్యం చేయకుండా సకాలంలో చర్యలు పూర్తి చేయాలని సూచించారు. తన క్రింది స్థాయిలోన పరిష్కార అధికారులందరికీ పిజిఆర్ఎస్ విధానంపై సమగ్రమైన అవగాహన కల్పించాలని జెసి జిల్లా అధికారులును ఆదేశించారు. అన్ని ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులందరూ హౌస్ హోల్డ్ మాపింగ్ మాడ్యూల్ లో తమ సమచారాన్ని వెంటనే అప్ లోడ్ చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

ఈ సమావేశంలో ఆర్డిఓలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీరమణి, డిఎల్డిఓ కె.వాసుదేవరావు, ఎస్డిసి వెంకట్రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## యు టి ఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక.





**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 24:** ఏలేశ్వరం మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నికలు మంగళవారం నిర్వహించారు. స్థానిక పెన్షనర్స్ హోమ్ లో జిల్లా కోఆర్డినేటర్ జట్ల సోమరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులుగా శిడగం సంజీవ్, కె. రవి ఎన్నిక కాగా గౌరవ అధ్యక్షునిగా జి సుందర్రావు, అసోసియేట్ అధ్యక్షులుగా బి రాంబాబు, ఎన్ నాగమణి, కోశాధికారిగా టీ. మురళీకృష్ణ, సహ కార్యదర్శులుగా ఒమ్మి రాజు, జొన్నాడ అప్పారావు, పి గంగాధర్ రావు దొర, కె దేవదేవి, డి శిరీష, ఎన్ శ్రీనివాసరావు, జీ వి వి సత్యనారాయణ, ఎం శ్రీనివాసరావు, వి వీరబాబు, వి ఆర్ కె రెడ్డి, ఆర్ నాగేంద్రరావు, ఆడిటర్ గా ఎన్ రాజు లు ఎన్నికయ్యారు. కాగా యుటిఎఫ్ సీనియర్ నాయకుడు మెతకాని రాంబాబు, జిల్లా అధ్యక్షుడు కె వి వి నగేష్, జిల్లా కార్యదర్శులు పి.వి.వి. సత్యనారాయణ, ఎస్ వీరబాబు తదితరులు ఎన్నికల ప్రక్రియ సమావేశానికి హాజరయ్యారు.

## ఏడిబి రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన కాకినాడ ఎంపీ తంగెళ్ల



**కాకినాడ. పెన్ పవర్ డిసెంబర్ 24:** రాజమహేంద్రవరం నుండి పెద్దాపురం, సామర్లకోట మీదుగా కాకినాడ పోర్ట్ వరకు చేపడుతున్న ఏడిబి రోడ్డు విస్తరణ పనులను మంగళవారం కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలలలోపే రహదారి విస్తరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నిరంతర పర్యవేక్షణతో పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం రోడ్డు విస్తరణ పనులను గాలికి వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. రోడ్డు విస్తరణ పనులను నాణ్యతలో రాజీ లేకుండా త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులో తీసుకురావాలని ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు.

## రవీంద్ర భారతిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**కాకినాడ. పెన్ పవర్ డిసెంబర్ 24 :** జగన్నాధపురం రవీంద్ర భారతి పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రిస్మస్ వేడుకల సందర్భంగా ఛైర్మన్ ఎంఎస్ మణి మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదినంను క్రిస్మస్ పండుగగా ప్రపంచ వ్యాప్తంగా ఎంతో పవిత్రంగా జరుపుకుంటారని. జీసస్ జన్మించి నేటికి 2000 సంవత్సరాలు దాటటిందని కరుణామయుడు, దయామయుడు అని ప్రపంచంలోని క్రైస్తవులు ఆరాధనలను అందుకుంటాడని జీసస్ చూపిన అహింస ప్రేమ మార్గాలలో అనుసరించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జోసెఫ్ క్రిస్మస్ సందేశం అందించారు. ఉత్తమ చంద్ మాట్లాడుతూ యేసు క్రీస్తు జనన పిల్లలకు వివరించారు లోక రక్షకుడుగా ఏసుక్రీస్తు ఎందుకు ఈ లోకానికి వచ్చారు తెలిపారు ప్రిన్సిపల్ కె అరుణ్ కుమార్ మాట్లాడుతూ జీవితంలో జరిగే వాటి నుండి మంచిని తీసుకుని చెడును విడిచిపెట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏజీఎం బి వెంకట లింగేశ్వరరావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్న ఈ వేడుకల్లో చిన్నారులు శాంతా క్లాస్ మేరీ జోసెఫ్,దేవదూత వేషధారణలు ఎంతో ఆకట్టుకున్నాయి.

# తీర ప్రాంతం భద్రత చర్యల పై అధికారులతో సమీక్షించిన కలెక్టర్





**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,డిసెంబర్ 24:** సముద్రపు తీర ప్రాంత భద్రతను మరింత మెరుగుపరిచే విధంగా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు విశాఖపట్నం కోస్టల్ సెక్టార్ పోలీస్ అడిషనల్ ఎస్పీ, మధుసూదన్ రావు జిల్లా ఎస్పీ బీ కృష్ణారావు జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్ శ్రీనివాసరావు, కోస్ట్ గార్డ్ అధికారులతో సమావేశం నిర్వహించి సముద్ర తీర ప్రాంత భద్రత రక్షణ చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్ర తీర్పు ప్రాంతంలో ఉన్న మేకనైజ్డ్ బోట్లకు ట్రాన్స్పాండర్స్ కమ్యూ నికేషన్ వ్యవస్థను అమర్చి జిపిఎస్ మాదిరిగా ట్రాకింగ్ డివైస్ ద్వారా మత్స్యకారులు రక్షణ భద్రత అత్యవసర సమయంలో సమాచారం అందించుటకు సహాయం అందించేందుకు లొకేషన్ గుర్తింపు వంటి ఆరు రకాల ప్రయోజనాలకు వీలుఏర్పడుతుం దన్నారు. అదేవిధంగా విదేశీయులు మన తీర ప్రాంతంలో చొరబడకుం డా నిఘా కొరకు ఈ కమ్యూనికేషన్ వ్యవస్థ దోహదపడగలదన్నారు మత్స్యశాఖ అధికారులు సముద్ర తీర ప్రాంతంలో ఉన్న మత్స్యకారుల పడవలకు ఈ యొక్క ట్రాన్స్పాండర్స్ టెక్నాల జీని బ్యాటరీ సహకారంతో ఏర్పాటు చేసి భద్రత,రక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. గత ఐదు సంవత్సరాలుగా తీర ప్రాంతంలో చోటు చేసుకున్న సంఘటనలపై ఆయన అధికారుల ద్వారా ఆరా తీశారు. ఎకనామిక్ జోన్ లో అత్యవసర సందర్భాలలో రక్షణ కొరకు ఏ విధమైన సహకారం మెరైన్ పోలీసుల ద్వారా అందిస్తున్నది అడిగి తెలుసుకున్నారు. సముద్ర ప్రాంతంలో నిఘా కొరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు పెట్రోలింగ్ కార్యక్రమాలను బలోపేతం చేయాలన్నారు ఈ సందర్భంగా మెరైన్ పోలీసుల సమస్యలపై ఆరా తీయుగా, పెట్రో లింగ్ బోట్లు ఆపరేషన్ లో లేవని, తీర ప్రాంత గస్తీకి సంబంధించి అత్యవసర సందర్భంలో ఫోర్ వీల్ వాహనాలు అవసరం ఉందని వాటిని సమకూర్చాలని కోరారు నాలుగు వాహనాలకు ప్రతిపాదన సిద్దం చేయాలని కలెక్టర్ తెలిపారు. అంతర్వేది మెరైన్ పోలీస్ స్టేషన్ కు కాంపౌండ్ వాల్ నిర్మిం చాలని త్రాగునీటి వసతిని కల్పించాలని కోరగా వీటి పనులు సంబంధిత శాఖల ద్వారా చేపడతామని తెలిపారు అదేవిధంగా సెక్యూరిటీ పరంగా నైలాన్ తాళ్లు, లైఫ్ జాకెట్లు సమకూర్చాలని కోరగా విపత్తు నిర్వహణ శాఖ ద్వారా సరఫరా చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మెరైన్ సీఐ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కారం





**ముమ్మిడివరం, పెన్ పవర్, డిసెంబర్ 24:** స్థానిక మండలం చెయ్యేరు గున్నేపల్లి లో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ సదస్సు కు గ్రామ సర్పంచ్ గొలకోటి దొరబాబు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా దొరబాబు రెవెన్యూ సదస్సులో మాట్లాడుతూ ఈ సదస్సులు ద్వారా భూ వివాదాలు పరిష్కరించు కోవచ్చు అన్నారు.భూ సమస్యలకు సంభందించి మ్యుటేషన్లు, భూమి సర్వేకు సంబందించిన 15 దరఖాస్తులను తహసీల్దార్ ఎం.వి.యస్.లక్ష్మి స్వీకరించారు.ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎస్. మురళీ కృష్ణ, మండల ఎండోమెంట్ ఆఫీసర్ వి.యస్ శ్రీనివాసరావు,
రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె.రామమోహనరావు,
తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు యాళ్ల ఉదయ్ ,
గొలకోటి తాతాజీ,సకిలే వెంకటేశ్వరరావు, గొలకోటి రాజబాబు,గోలకోటి సాయిబాబు
విఆర్ఓలు ఎస్ శ్రీనివాసరావు,
కె.బాలాజీ, ఆర్ భాస్కరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అలంకరించిన చర్చలు హడావిడి చేసిన శాంత క్లాజ్ లు..





కిస్మస్ వేడుకలు
నెలరోజులుగా ప్రారంభమయ్యాయి.
మార్కెట్లో క్రిస్మస్ సందడి మొద
లైంది. విద్యుత్ బల్బులు, అలంకరణ సామాగ్రి కనువిందు చేస్తున్నాయి.
క్రైస్తవులు వివిధ వస్తువులను
కొనుగోలు చేసి గృహాలను అలంక రించుకోవడంలో నిమగ్నమవుతున్నారు. నక్షత్రాలు రూ.10 నుంచి రూ.500 వరకు, క్రిస్మస్
ట్రీలు సైజును బట్టి రూ.35 నుంచి రూ.2500 వరకు ధర
పలుకుతున్నాయి. శుభాకాంక్షలతో కూడిన తోరణాలు 25 నుంచి రూ.100 వరకు అమ్ముతున్నారు. డెకరేషన్ వస్తువులు అయితే 75 నుంచి రూ.1000కు దొరుకుతున్నాయి. క్రిస్మస్ తాత డ్రెస్ రూ.275 నుంచి రూ.750 వరకు విక్రయిస్తున్నారు. క్రీస్తు ఫోటోలు,ధర్మకోల్ షీట్లు, క్రిస్మస్ తాతల రూపాలను మార్కెట్లో అమ్ముతున్నారు. పలు
రకాల క్రిస్మస్ గిఫ్టను రూ.50 నుంచి 2వేల వరకు అమ్ముతున్నారు. వేడు
కలను ఘనంగా జరుపుకునేందుకు
జిల్లాలో క్రైస్తవులంతా సిద్ధమవుతున్నారు.
వస్తువుల ధరలు పెరిగినా కొన
డానికి మక్కువ చూపుతున్నారు. గిరాకీ
బాగుందని వ్యాపారులు చెపుతున్నారు.
క్రిస్మస్ పండుగ సందర్భంగా జిల్లావ్యాప్తంగా చర్చిలను ముస్తాబు చేశారు.
కాంతులీలుతున్న విద్యుత్ దీపాలు,రంగుల బల్బులు, నక్షత్రాలు, క్రిస్మస్ ట్రీలతో అలంకరించారు.
క్రిస్మస్ వేడుకల సందర్భంగా అనపర్తిలో సోమవారం శాంతా
క్లాజ్లు సందడి చేశారు. అనపర్తిలోని శిలువులమ్మ చర్చి, బాప్టిస్టు చర్చిల ఆధ్వర్యంలో
శాంతా క్లాజ్ల వేషధారణలతో చిన్నారులు గ్రామంలో పర్యటించి సందడి చేశారు. ప్రధాన కూడళ్లలో డ్యాన్సు వేస్తూ చిన్నారులకు బహుమతులు అందించారు.
ప్రపంచంలోప్రజలంతా ఆనందంగా జీవించాలన్న ఆకాంక్షతో శాంతిని నింపాలన్నదే తమ లక్ష్య
మని శాంతాక్లాజ్లు పేర్కొన్నారు.

## డాక్టర్ అడ్డాల సేవలు యువతకు ఆదర్శనీయం



● ఆదిత్య కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు

**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 24** :స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ దంతవైద్యుల దినోత్సవం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు.ఆధునిక దంతవైద్య పితామహులు పద్మభూషణ్ డాక్టర్. ఆర్.అహ్మద్ జయంతిని ప్రతి సంవత్సరం జాతీయ దంత వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాలలో దంత వైద్యుల దినోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ ను అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ డాక్టర్ అడ్డాల సత్యనారాయణ గారు సేవలు యువతకు ఆదర్శమని అన్నారు. డాక్టర్ అడ్డాల గత 26 సంవత్సరాలుగా కాకినాడ పరిసర గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు. దంతవైద్యుడు, విద్యావేత్త , తరువాత పశ్చిమ బెంగాల్ మంత్రివర్గంలో మంత్రి, భారతదేశం యొక్క మొదటి దంత కళాశాల స్థాపించిన డాక్టర్. ఆర్. అహ్మద్, డెంటల్ కాలేజ్ , హాస్పిటల్ను స్థాపించారని అన్నారు. భారతదేశంలో ఆధునిక దంతవైద్యం యొక్క పితామహుడిగా స్మరించుకుంటూ 2016లో, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ అతని గౌరవార్థం డిసెంబర్ 24ని జాతీయ దంతవైద్యుల దినోత్సవంగా ప్రకటించింది అని డా అడ్డాల తెలిపారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు,గౌరీ ప్రియ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకినాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రి క్రిస్మస్ వేడుకలు-బట్టలు, స్వీట్లు పంపిణీ



**కాకినాడ, పెన్ పవర్ డిసెంబర్ 24:** కాకినాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. స్థానిక రామారావు పేటలో ఉన్న ప్రెస్ క్లబ్లో ఈ వేడుకలకు కాకినాడ ప్రెస్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. క్రిస్మస్ కేకును ముఖ్యఅతిథి పాస్టర్ ఎన్ జోసఫ్ శామ్యూల్ కట్ చేసి అక్కడ ఉన్నవారికి అందించారు. ఈ సందర్భంగా పాస్టర్ జోసఫ్ శామ్యూల్ మాట్లాడుతూ ప్రతి ఏడాది తాము పలువురికి క్రిస్మస్ సందర్భంగా బట్టలు, కేకులలను తమ సంస్థ ద్వారా పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ఈసారి వారితో పాటు కాకినాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.బైబిల్లో గాబ్రియేల్ అనే దేవదూత సమాచారాన్ని అందజేస్తుందని ఆ విధంగా ప్రస్తుత కాలంలో ప్రజలకు ఆ తరహాలో అవసరమైన సమాచారాన్ని అందించి వారికి సహాయపడటంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించడం అభినందనీయమన్నారు. జర్నలిస్టులకు తన వంతు సహకారం ఉంటుందని శామ్యూల్ పేర్కొన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాల్లో తనకు భాగస్వామ్యం కల్పించడం పట్ల జోసఫ్ శామ్యూల్ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన చేతుల మీదుగా బట్టలు, స్వీట్స్, కేకులను బహుకరించారు. అనంతరం ఆయన్ని ఘనంగా సత్కరించారు.అలాగే రానున్న సంక్రాంతి, రంజాన్ పండగలకు సంబంధించిన వేడుకలను కూడా నిర్వహించి ప్రెస్ క్లబ్ లో సర్వ మతాలకు ప్రాధాన్యత కల్పించేలా చర్యలు చేపడతామని ప్రెస్ క్లబ్ కార్యవర్గం నిర్ణయించింది.ఈ కార్యక్రమంలో కాకినాడ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పిఎ రామారావు, జి శోభన్ బాబు, కోశాధికారి కే శ్రీనివాసరావు వివిధ పత్రికలు, చానళ్ళకు చెందిన జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాకినాడ రూరల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**కాకినాడ. పెన్.పవర్ డిసెంబర్ 24** :కాకినాడ రూరల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వివిఎస్ ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను కాకినాడ రూరల్ మండల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్ ను కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు హ్యాపీ క్రిస్మస్ మేరీ క్రిస్మస్ అంటూ వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వివిఎస్ ప్రకాశరావు, సభ్యుడు వల్లూరి నానాజీలు మాట్లాడుతూ 2024 సంవత్సరాల క్రితం పుట్టిన క్రీస్తుని అప్పటినుంచి క్రీస్తు పుట్టిన రోజును పురస్కరించుకుని క్రిస్మస్ ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నియోజవర్గ అభివృద్ధి ప్రదాత పంతం నానాజీ, ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, రాజ్యసభ సభ్యులు సాన సతీష్ బాబులు కాకినాడ రూరల్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నారని అదేవిధంగా ప్రజా నాయకులకుప్రజాప్రతినిధులకు అధికారులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు అర్జున్ భాస్కర్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు ఎస్ లక్ష్మణరావు జాయింట్ సెక్రెటరీ రవికుమార్, సుధీర్, ఎల్ ఎస్ వీరభద్రరాజు,సుబ్బు, సుబ్రహ్మణ్యం, ఎన్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాలలో క్రిస్మస్ వేడుకలు





**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 24** :స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల,పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ,పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు.క్రిస్మస్ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది ప్రజలు జరుపుకునే పండుగ. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆదిత్య స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ షాహిద్దీన్ మాట్లాడుతూ మతము లోకహితమని అన్నారు.శాంతి, సహనం,మానవత్వమే క్రీస్తు సందేశం అని, విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకోవడానికి గొప్ప ప్రయత్నం చేయాలని అన్నారు.
ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్, స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ అధ్యాపక బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జట్ల గణేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తేజేశ్వరరావు,
అధ్యాపకులు ఎస్ కృష్ణ బాబు,పి సురేష్ , పి గంగాధర్, సత్య శిరీష, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిసా పై అవగాహన పెంచుకోవాలి





● ఐటీడీఏ పీవో సింహాచలం

**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 24:** గిరిజనులకు విశేష అధికారం కల్పించేందుకు రూపొందించిన పీసా చట్టంపై గిరిజనలు ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పిలుపునిచ్చారు. మంగళవారం గంగవరం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో ఏర్పాటుచేసిన పీసా చట్టం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయనముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో ప్రతి గ్రామంలో గిరిజనులందరూ కలిసికట్టుగా పీసా కమిటీ గ్రామ సభలలో పాల్గొని మీ మీ గ్రామాలకు సంబంధించిన తీర్మానాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ నేపథ్యంలో వివిధ రకాలైన అభివృద్ధి పనులు మంజూరు చేయవచ్చని ఆయన తెలిపారు. పీసా కమిటీ గ్రామ సభలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పిసా గ్రామసభలు ఎప్పుడు జరిగిన మీ మీ గ్రామాలలో గిరిజనులందరూ తప్పకుండా పాల్గొవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎల్పిఓ నర్సింగరావు,ఎంపీడీవో పి జి. రామకృష్ణ, సర్పంచ్ కె. అక్కమ్మ,వెలుగు ఏపీఎం షణ్ముఖేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కృష్ణ,మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, జనసేన మండల కమిటీ అధ్యక్షుడు కే సిద్దు,మాజీ ఎంపీటీసీ కోసు బుల్లియమ్మ, ఆమదాలబంద పీసా ఉపాధ్యక్షుడు కుంజం వెంకటేశ్వర్లు దొర, కూటమి నాయకులు గవర్ రాజు, సారపు సత్యవేణి, గ్రామానికి చెందిన గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ చండియాగానికి తరలివెళ్లిన భవానీలు



**అమలాపురం రూరల్, పెన్ పవర్, డిసెంబర్,24:**అమలాపురంకు చెందిన జై భవాని సేవా సమితి అధ్యక్షులు అర్ల పల్లి ముత్యం గురు భవాని పలు మండలాల్లో భవాని దీక్ష మాల దారులకు భవాని బంధాలు ఆధ్వర్యంలో ఈ నెల 24 వ తేదీ మంగళవారం నాడు విజయవాడలో శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ వారి చండి యాగం కోసం 8 మంది భవానీలు తరలి వెళ్లారు. అమలాపురం వెత్సా వారి అగ్రహారం లో ఉన్న శ్రీ కనక దుర్గ ఆలయం వద్ద భవాని బంధములు కార్యక్రమం అనంతరం బయలు దేరారు. అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి, వానపల్లి శ్రీ పళ్లాలమ్మ, కోనసీమ తిరుపతి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి, నిడదవోలు శ్రీ సత్తెమతల్లి అమ్మ వారు,ద్వారక తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమం లో అరళ్లపల్లి ముత్యం గురు భవాని, గారపాటి పండు భవాని, భవానిలు దుర్గారావు, వీర దుర్గ ప్రసాద్, డి.అర్జునరావు,బి.వినాయక్, ఆర్. లక్ష్మణ్,జి.శ్రీనివాసరావు వున్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 24:**కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్టియు నాయకులు దాన వరప్రసాద్ డిమాండ్ చేశారు. ప్రగతి ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ సర్వసభ్య సమావేశం యూనియన్ అధ్యక్షులు బండి దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో దానవర ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు హామీలు అమలు చేయడంలో శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. వాగ్దానాలు అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని తెలిపారు. భవన నిర్మాణ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ,బి ఓ సి బోర్డు నుండి గత ప్రభుత్వం తీసుకున్న నిధులను వెంటనే బోర్డుకి జమ చేయాలని డిమాండ్ చేశారు. క్రిస్మస్, సంక్రాంతి, రంజాన్ కిట్లు ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జమితార చంద్రశేఖర్, కోశాధికారి దేవా భక్తుల రాంబాబు, వెంకటేశ్వరరావు ,ఆదినారాయణ, పాండురంగా రావు ,నమ్మి శ్రీనివాస్, వాసు ,నాని ,నాగేశ్వరావు ,చంటి తదితరులు పాల్గొన్నారు.

## పెనుమళ్ళ గ్రామంలో రెవెన్యూ సదస్సు




**కాజులూరు, పెన్ పవర్, డిసెంబర్ 24:** మండల పరిధిలోని పెనుమళ్ళ గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గ్రామసర్పంచ్ సూరంపూడి సుబ్బలక్ష్మి,డిప్యూటీ తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు , ఎండోమెంట్ ఈవో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డీటీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో గ్రామంలోని రైతులు వారి భూ హక్కు సమస్యలు, పట్టాదారు పాస్ పుస్తకాలు, పేరు మార్పులు, సరిహద్దు సమస్యలు,భూ విస్తీర్ణం తేడాలు,భూ కొలతల్లో తేడాలు, సర్వే నెంబర్లలో మార్పులు, మొదలగు సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు.ఈ సదస్సు లో 10 అర్జీలు వచ్చినట్లు ఆయన మీడియాకు వివరించారు. ఎక్సెంట్ వేరియేషన్స్ -5, బ్యూటేన్ -1, నేమ్ కరెక్షన్- 4 చొప్పున రైతులు తమ సమస్యలు పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సు దరఖాస్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ మూర్తి, నీటిసంఘం అధ్యక్షులు పేపకాయల బాబ్జీ,వనుం వీరబ్రహ్మం, వీఆర్వో బిరుదా పట్టాభి, విలేజ్ సర్వేయర్ ఉమాదేవి, వీఆర్వోలు, సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే చర్యలు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 24:** పట్టణంలో వాహనదారుల కు ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు.మంగళవారం సాయంత్రం జీవి మాల్, చెన్నై షాపింగ్ మాల్ నుండి గణేష్ నగర్ వరకు ట్రాఫిక్ నియంత్రణకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జీవి మాల్, చెన్నై షాపింగ్ మాల్ యాజమాన్యంతో ట్రాఫిక్ కోసం నిరంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగించారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## క్రీస్తు రాక మతం కోసం కాదు మనిషి కోసం.



**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 24:** క్రీస్తు రాక మతం కోసం కాదని, మనిషిని సన్మార్గంలో నడపడానికి అని ఏలేశ్వరం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు ఆనంద్ పాల్ అన్నారు.

యేసుక్రీస్తు జన్మదిన పురస్కరించుకొని క్రిస్మస్ వేడుకలను స్థానిక విలేకరులతో ఆత్మీయ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. స్థానిక మిరాకిల్ మినిస్ట్రీస్ మందిరంలో ఏలేశ్వరం మండల పాస్టర్ ఫెలోషిప్ అసోసియేషన్ ఫౌండర్ ఎస్ ఎలైజా అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రెడ్డి ఆనందపాల్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదిన డిసెంబర్ మాసంలో ప్రతి క్రీస్తు చర్చిలో వైభవంగానిర్వహించుకుంటారన్నారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని జరుపుకోవడం ద్వారా ప్రేమ సంతోషం ఆనందం సకల ఐశ్వర్యాలు కలుగుతాయని ఆయన వ్యాఖ్యానించారు.దీనిలోని భాగంగానే ఏలేశ్వరం పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల మూడో తారీఖున ఘనంగా నిర్వహించామన్నారు. అలాగే సెమీ క్రిస్మస్ పండుగను ఎస్ ఎలైజా మందిరంలో ఆత్మీయులైన స్థానిక విలేకరులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక విలేకరులు , మిరాకిల్ మినిస్ట్రీస్ అధినేత పలివెల ప్రవీణ్,గౌరవ అధ్యక్షులు జాన్ విల్సన్ బాబు, ఉపాధ్యక్షులు కుంపట్ల పాల్ ప్రసాద్, కార్యదర్శి సంపత్ ప్రభుదాస్, జాయింట్ సెక్రెటరీ ఏబీవీ ప్రసాద్, ట్రెజరస్ వాస సామ్యూల్,జాయింట్ ట్రెజరర్ వల్లి నెల్సన్,మహిళా మెంబర్ సునీత పాల్ తదితరులు పాల్గొన్నారు.

## వీరవాసరం కళాశాల ప్రిన్సిపాల్ గా రామచంద్రరావు



**తాడేపల్లిగూడెం/వీరవాసరం, పెన్ పవర్, డిసెంబర్ 24.** పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన అధ్యాపకులుగా సిహెచ్ వీర వెంకట రామచంద్రారావు నియమితులయ్యారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆయన పదోన్నతపై వీరవాసరం ప్రధాన అధ్యాపకులుగా రావడం జరిగింది. 2004 బ్యాచ్ కు చెందిన రామచంద్ర రావు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా డెల్టా ప్రాంతానికి చెందినవాడు. మొదటిగా ఉద్యోగం పొంది చిత్తూరు జిల్లా రామకుప్పంలో పౌరశాస్త్ర అధ్యాపకులుగా ప్రభుత్వ ఉద్యోగ జీవితం ప్రారంభించారు. అనంతరం శ్రీశైలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేశారు. తరువాత జోనల్ బదిలీల్లో భాగంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మాధవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల, అక్కడనుండి తాడేపల్లిగూడెం కళాశాల, తరువాత సాధారణ బదిలీల్లో భాగంగా నారాయణపురం కళాశాలలో పనిచేశారు. ఈ ఏడాది రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుదుగా ఎంపికై అవార్డును సైతం రామచంద్రరావు సొంతం చేసుకున్నారు. అనంతరం పదోన్నోతులలో భాగంగా వీరవాసరం కళాశాల ప్రధాన అధ్యాపకులుగా మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. జిల్లాలో సౌమ్యుడు, వివాదరహితుడుగా పేరు గడించిన ఆయనను కళాశాల అధ్యాపక బృందం సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రభువరం, భవాని, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు.





**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 24:**ఆలమూరు శ్రీ సిద్ధార్థ పాఠశాలలో మంగళవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. లోక రక్షకుడైన యేసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులందరూ ఈ పండుగను ఎంతో ఘనంగా జరుపుకుంటారని పాఠశాల డైరెక్టర్ ముల్లారావు క్రిస్మస్ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. జీసస్ శాంతి సందేశం, ఆయన బోధనలు లోకానికి ఎంతో ఆదర్శనీయం అని కొనియాడారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు జీసస్, శాంతా క్లాస్,మేరీమాత వేషధారణలతో జీసస్ జననానికి సంబంధించిన అంశాలతో కూడిన నాటికలను ప్రదర్శించారు. క్రైస్తవ గీతాలు ఆలపించారు.

పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ ట్రీ,క్రిస్మస్ క్రిబ్ అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కె.ముల్లారావు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండలంలో చురుగ్గా పీసా గ్రామసభలు



**కొయ్యూరు, పెన్ పవర్ డిసెంబర్ 24:** మంగళవారం మండలంలోని 33 పంచాయతీలలో ఎంపీడీవో ఎస్ కే వి ప్రసాద్ నేతృత్వంలో పీసా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగంలోని విభాగం 5 లోని నిబంధనలను అనుసరించి భారత ప్రభుత్వం రూపొందించిన షెడ్యూల్ ప్రాంతాలకు పంచాయతీ విస్తరణ వీసా చట్టం 1996 డిసెంబర్ 24న అమలులోనికి వచ్చిన నేపథ్యంలో ఈ దినోత్సవాలను నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో ఎస్ కే వి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కాగా మండలంలోని 33 పంచాయతీలలో పీసా దినోత్సవాలు సందర్భంగా ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి పంచాయతీలోని వివిధ సమస్యలతో పాటు, పీసా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని రాజేంద్రపాలెంలో సర్పంచ్ పీటా సింహాచలం అధ్యక్షతన జరిగిన ప్రత్యేక గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి మౌనిక కమల, ఉప సర్పంచ్ అంబటి రాజా, అలాగే స్థానిక పెద్దలు కురుజు శ్రీను బాబు, కాకర స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు దయామయుడు - పేరయ్య



**గోపాలపురం,పెన్ పవర్, డిసెంబర్ 24:**లోక రక్షకుడైన ఏసుక్రీస్తు దయామయుడని దేవరపల్లి భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ పీ.పేరయ్య నాయుడు పేర్కొన్నారు. పాఠశాలలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ ను ఉద్దేశించి పేరయ్య నాయుడు మాట్లాడుతూ ఏసుక్రీస్తు లో ఉన్న సేవ గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని అన్నారు. దీనులు ఇతర జీవరాశుల పట్ల ప్రేమ, దయా,కరుణ వంటి గుణాలను చూపించాలన్నారు. అలాగే ఏసుక్రీస్తుని ఆదర్శంగా తీసుకుని సహనాన్ని అలవర్చుకోవాలి అన్నారు. ఏసుక్రీస్తు బోధనల ద్వారా మంచి లక్షణాలను పొందవచ్చు అని పేరయ్య నాయుడు అన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన ఏసుక్రీస్తు జననం,నాటకం, చిన్నారుల విచిత్ర వేషధారణలు, దేవదూత, క్రిస్మస్ తాత, అలంకరణలో ఉన్న విద్యార్థులు చూపర్లను విశేషంగా ఆకట్టుకున్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి , మిఠాయిలు పంచి క్రిస్మస్ గీతాలను ఆలపించారు.


## ప్రతి ఒక్కరూ బైబిల్ ను అనుసరించి నడుచుకోవాలి-వనిత



**గోపాలపురం,పెన్ పవర్, డిసెంబర్ 24:**
సర్వ మానవులు క్రీస్తు బోధనలను ఆచరించడంతో పాటు బైబిల్ ను అనుసరించి నడుచుకోవాలని రాష్ట్ర మాజీ మంత్రి తానేటి వనిత అన్నారు. గోపాలపురం బేతేలు యూత్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు మంగళవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వనిత క్రిస్మస్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి యువత ఏసుక్రీస్తును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన సహనం,ఓర్పు ,ప్రేమ వంటి గుణాలు ఆదర్శనీయం అయినవి అన్నారు. మానవ జీవితానికి సంబంధించి బైబిల్ లో అన్ని విషయాలు పొందుపరిచి ఉంటాయన్నారు. బైబిల్ ను అనుసరించి నడుచుకుంటూ సత్యమార్గాన్ని అన్వేషించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కూసం రామ్మోహన్ రెడ్డి, ముల్లంగి శ్రీనివాస్ రెడ్డి, గెల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు. పాస్టర్ సిర్ర దైవదానం, కొక్కిరపాటి రవి దైవ వాక్యాన్ని వివరించారు. ముప్పిడి రవి చంద్ ఆధ్వర్యంలో క్రైస్తవ గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ టి. గాబ్రియల్, టి.రాజ్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న ఆలయ అభివృద్ధికి విరాళం





**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 24:** ఏడువారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడి తో తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చి చందన వెంకటేశ్వర స్వామి నిలువెత్తు దర్శనం చేసుకుంటున్నారు. మంగళవారం స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనం తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి వసంత మండపంలో అష్టోత్తరంపూజలు స్వామివారి నిత్య కళ్యాణం లో భక్తుల అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. హైదరాబాద్ సరూర్ నగరానికి చెందిన సరిపల్లె వెంకట పతిరాజు సత్యవతి దంపతులు ఆలయ సన్నిధి లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు 50,000 రూ, విరాళంగా అందించారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారి రాంబాబు స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

# ఆరోగ్యంతోనే అభివృద్ధి సాధ్యం



### నీటి పారుదల శాఖా మంత్రి నిమ్మల

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబరు 24:**ఆరోగ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. తాడేపల్లిగూడెంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో కోటి 67 లక్షల రూపాయలు విలువ గల మినీ ట్రాక్టర్లను పంచాయతీలకు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్,మంత్రి నిమ్మల రామానాయుడు సంయుక్తంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చెత్తతో సంపద సృష్టించారని అన్నారు. గత ప్రభుత్వంలో సంపద కేంద్రాలను మూసివేసి రాష్ట్రాన్ని 45 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వారసత్వం గా ఇచ్చారని, గ్రామ పంచాయతీలకు నిధులు లేక అభివృద్ధి లేక గ్రామ పంచాయతీ సర్పంచులు బిచ్చం ఎత్తి తమ నిరసనలు తెలియజేశారనీ తెలిపారు. గత ప్రభుత్వం అధికారం లోకి రాగానే స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ లో నిల్వ ఉన్న 2092 కోట్లను దారి మళ్ళించారన్నారు. చెత్త పై పన్ను వేసిన చెత్త పాలన గత ప్రభుత్వానిదని ప్రజలు తిరస్కరించి ఎన్డీఏ ప్రభుత్వాన్నికి అఖండ మెజారిటీ ఇచ్చి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని మంత్రి అన్నారు. ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పురపాలక సంఘాలకు, గ్రామ పంచాయతీలకు శానిటేషన్ కు సంబంధించి ట్రాక్టర్లు, వివిధ పరికరాలు పంపిణీ చేయడం ఆనందదాయకమన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో,జిల్లా పంచాయతీ శాఖ అధికారి బి.అరుణశ్రీ, వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వలవల బాబ్జి, నియోజవర్గ బిజెపి ఇన్చార్జి ఈతకోట తాతాజీ. ఐషర్ కంపెనీ డీలర్ కూచిపూడి వినోద్, వివిధ గ్రామాల సర్పంచులు, టిడిపి,జనసేన, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేట పోలీస్ స్టేషన్ పరిశీలించిన డీఎస్పీ



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 24:** తనిఖీల్లో భాగంగా మంగళవారం పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీహరి రాజు జగ్గంపేట పోలీస్ స్టేషన్ ను పరిశీలించారు. పెండింగ్ కేసుల పురోగతి, రిసెప్షన్ కౌంటర్ పనితీరు మరియు వివిధ రికార్డులు తనిఖీ చేశారు. అదే విధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, హెల్మెట్ ధారణ గురించి విస్తృత ప్రచారం చేయాలని, సైబర్ నేరాల గురించి ప్రజలలో అవేర్నెస్ క్రియేట్ చేయాలన్నారు. మహిళలకు సంబందించిన కేసులు త్వరగా పరిష్కరించాలని, మహిళ, బాల బాలికల సంరక్షణకు, సీనియర్ సిటిజన్స్ కు అధిక ప్రాధాన్యనివ్వాలని సూచించారు. మండలంలో ఎక్కడా కూడా అక్రమ సారా తయారీ, రవాణా, గంజాయి లాంటి మత్తు పదార్థాల మీద గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా జూదాలు, కోడిపందాలు, గుండాట, పేకాట, బొమ్మా బొరుసు, క్రికెట్ బెట్టింగ్ లు లేకుండా చూడాలన్నారు. గ్రామాలలో విస్తృతంగా పర్యటించి ఎటువంటి జూద క్రీడలు లేకుండా చూడాలని, పీడీఎస్ రైస్ లాంటి అక్రమ వ్యాపారాలు లేకుండా చూడాలని సూచించారు. పిటిషనర్ ల పట్ల గౌరవంగా మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్, ఎస్సై టి.రఘునాథరావు ఉన్నారు.

# వినియోగదారుల చట్టాలపై అవగాహన అవసరం

● జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్




**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, డిసెంబర్ 24 :**
జిల్లాలోని ప్రతీ ఒక్కరూ వినియోగదారులేనని, కావున మనందరికీ వినియోగదారుల చట్టాలపై అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అభిప్రాయ పడ్డారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన ఉండాలని ఉద్బోదించారు. మంగళవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవ వేడుకలు పౌర సరఫరాల సంస్థ నేతృత్వంలో జరిగాయి. ఈ వేడుకల్లో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ వినియోగదారుల చట్టాలపై ప్రజల్లో అవగాహన మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి పౌరుడు చట్టాలు గూర్చి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించే దిశగా వినియోగదారుల క్లబ్ లను నిర్వహిస్తున్నామని, అవగాహన సదస్సులు నిర్వహించి వినియోగ దారుల హక్కులను తెలియజేస్తున్నట్లు చెప్పారు.పాలథిన్ కవర్లు,ప్లాస్టిక్ బాక్స్ ల్లోని తినుబండారాలు, రోడ్లపై బండ్ల వద్ద తయారయ్యే కలుషిత ఆహార పదార్థాలతో కేన్సర్ వంటి రోగాలు వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ గుర్తుచేశారు. అందుకే స్వచ్ఛ సుందర పార్వతీపురం లో భాగంగా ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేదించనున్నట్లు చెప్పారు. సైబర్ క్రైం ఈమధ్య ఎక్కువగా ఉందని, ఈ - కామర్స్ మోసాలకు గురికాకుండా వినియోగదారులు జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్బంగా కళాశాల, పాఠశాల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి విజేత లకు కలెక్టర్ నగదుతో పాటు ధ్రువీకరణ పత్రాలను బహూకరించారు. మేలుకొలుపు పుస్తకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా ప్రజలను చైతన్యవంతులను చేయడంలో విశేష కృషిచేసిన పలు వాలంటరీ ఆర్గనైజేషన్లను కలెక్టర్ సత్కరించారు. తొలుత ఈ సందర్బంగా ఏర్పాటుచేసిన వివిధ శాఖల ప్రదర్శన స్టాళ్లను తిలకించారు. ఈ కార్యక్రమంలో కెఆర్ఆర్సి ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మ చంద్రారెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డా.టి.జగన్మోహన్ రావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి.శ్రీనివాసరావు,లీగల్ మెట్రాలజీ ఇన్ స్పెక్టర్ కె.రత్నరాజు, జిల్లా ఆహార తనిఖీ అధికారి ఏ.రామయ్య, జీఎస్టీ సహాయ కమిషనర్ డి.మోహన రావు, వినియోగదారులు, విద్యార్థులు, వాలంటరీ ఆర్గనైజేషన్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అవసరాలకు భూములు గుర్తించాలి



**కూరుపాం /పార్వతీపురం,పెన్ పవర్, డిసెంబరు 24 :** ప్రభుత్వ అవసరాలకు భూములు గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అనేక వసతులు ఏర్పాటు చేయాల్సి ఉందని అందుకు భూమి అవసరం ఉందని అన్నారు. మండలాల్లో ప్రభుత్వ భూములను గుర్తించాలని ఆయన సూచించారు. వంద విద్యుత్ కనెక్షన్ లు కంటే ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో సోలార్ పవర్ ఇచ్చుటకు అవసరమైన యూనిట్ ఏర్పాటుకు స్థలాన్ని గుర్తించాలని ఆయన చెప్పారు. గ్రామ పంచాయతీ భవనాలు నిర్మాణానికి, ఫిష్ మార్కెట్ లు ఏర్పాటుకు, నగర వనాలు, పారిశ్రామికవాడలు ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలని ఆయన ఆదేశించారు. ఫిష్ హెచరీస్ నిర్మానికి ఐదు హెక్టర్ లు అవసరమని అందుకు అవసరమైన స్థలాన్ని కూడా గుర్తించాలని ఆయన ఆదేశించారు. రెవెన్యూ రికార్డులను పక్కాగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. అడంగల్ నిర్వహణ రెవెన్యూ వ్యవస్థకు మూలమని వాటి నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. మ్యూటేషన్ జరిగే క్రమం పక్కాగా ఉండాలని సంబంధిత అనుసంధాన ఆధారాలు విధిగా రికార్డులలో లభ్యంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ ఎస్) లో అందిన అర్జీలను పూర్తిస్థాయిలో విచారణ చేసి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ఇనాం భూముల సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. రెవిన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించాలని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ఏపీలో కన్సెల్టెన్సీల రాజ్యం

**గుంటూరు, డిసెంబర్ 24, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యంత్రాంగం కన్సల్టెంట్ల గుప్పెట్లో చిక్కుకుందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నా, నైపుణ్యం పేరుతో లక్షలకు లక్షలు జీతాలు చెల్లించి స్టేట్ సర్వీస్ అధికారులపై పెత్తనం చేయడానికి కన్సల్టెంట్లను పాలనా వ్యవస్థలో చొప్పిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఆంధ్రప్రదేశ్ ప?రభుత్వంలో కొన్నేళ్లుగా ఈ తంతు యథేచ్ఛగా సాగుతోంది. పార్టీలు, ప్రభుత్వాలతో సంబంధం లేకుండా ప్రభుత్వ వ్యవస్థల్లో మధ్యవర్తుల చొరబాటు అంతకంతకు ఎక్కువైపోతోంది. ప్రభుత్వ విభాగాల్లో రకరకాల కారణాలతో కన్సల్టెంట్ల నియామకం కొన్నేళ్లుగా సాగుతోంది.రాష్ట్ర విభజన తర్వాత ఆలిండియా సర్వీస్ అధికారుల కంటే ఎక్కువ జీతాలు చెల్లించి మరీ కన్సల్టెంట్లను నియమించుకునే సాంప్రదాయం మొదలైంది. ప్రభుత్వ ఉద్యోగులపై పాలకులకు నమ్మకం లేకపోవడం, తాము చెప్పినట్టు చేయడం వంటి కారణాలతో కన్సల్టెంట్లకు పాలకులు మొగ్గు చూపుతున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, బ్యూరోక్రసీలో కన్సల్టెంట్ల హవా మాత్రం తగ్గడం లేదు. ముఖ్యమంత్రి ని ప్రసన్నం చేసుకునేందుకు అఖిల భారత స్థాయి అధికారులు అంతర్జాతీయ కన్సల్టెంట్లపై ఆధారపడటంతో ప్రభుత్వ డేటాను అందమైన ప్రెజెంటేషన్లుగా మార్చేసి అంకెల గరడీతో మభ్య పెట్టడం కొందరు అధికారులకు అలవాటుగా మారిపోయింది.పాలనలో సంస్కరణలు, ప్రజలకు మెరుగైన సేవలు, పారదర్శకత, ప్రజా ప్రయోజనాలు లక్ష్యంగా పనిచేయాల్సిన అధికార యంత్రాంగంలో కొత్త వ్యవస్థలు చొరబడటం, దానినే పాలనా సంస్కరణలుగా భ్రమింప చేయడటం కొన్నేళ్లుగా రివాజుగా మారింది. పార్టీలు ప్రభుత్వాలు మారినపుడల్లా అవే కన్సెల్టెన్సీ సరికొత్త ప్రతిపాదనలు ప్రణాళికలతో రంగురంగుల పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లతో పాలనా యంత్రాంగంలోకి చేరిపోతున్నాయి.ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసి కన్సల్టెన్సీల నియామకంపై ముఖ్యమంత్రి స్థాయిలో అమోదం లభించిన తర్వాత బయటి వ్యక్తులను ప్రభుత్వ వ్యవస్థలోకి కన్సల్టెంట్లుగా తీసుకునేలా జీవో నంబర్ 86ను ఆర్థిక శాఖ జారీ చేసింది.ప్రభుత్వ పాలనా వ్యవస్థలో కీలకమైన శాఖలకు అధిపతులుగా ఆలిండియా సర్వీస్ అధికారులు ఉంటే, వారి

కింద వివిధ హోదాల్లో రాష్ట్ర సర్వీస్ అధికారులు పనిచేస్తుంటారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారుల్లో సర్వీస్‌తో పాటు పదోన్నతులతో జాయింట్ డైరెక్టర్లు, అడిషనల్ డైరెక్టర్ స్థాయి వరకు చేరుకుంటారు. సచివాలయాల్లో అయితే వివిధ హోదాల్లో సెక్రటరీలు ఉంటారు.ఈ క్రమంలో కొందరు ఆలిండియా సర్వీస్ అధికారులకు రాష్ట్ర స్థాయి అధికారులపై నమ్మకం లేకపోవడం, స్టేట్ సర్వీస్ అధికారుల్లో చాలామంది రిటైర్మెంట్ వయసుకు దగ్గర్లో ఉండటంతో శాఖాధిపతుల అంచనాలకు అనుగుణంగా నివేదికలు, రిపోర్టులు తయారు చేసే పరిస్థితులు లేవు. కొన్ని శాఖల్లో అధికారులకు పవర్ పాయింట్ తయారు చేయడం, ఎక్సెల్ షీట్లలో డాటాను విశ్లేషించడం వంటి నైపుణ్యాలు కూడా ఉండవు. సరిగ్గా ఈ పరిస్థితుల్ని అనువుగా మార్చుకుని కొన్నేళ్లుగా ప్రభుత్వ శాఖల్లో కన్సల్టెంట్లు చొరబడటం మొదలైంది.ప్రభుత్వ శాఖల్లో విధాన పరమైన నిర్ణయాలను తీసుకోవడం నుంచి వాటి అమలు వరకు క్షేత్ర స్థాయి నుంచి వచ్చే సమాచారాన్ని క్రోడీకరించి నివేదికలు తయారు చేసి, వాటిని అందమైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్లుగా మలచి కొత్త పథకాలకు రూపుదిద్దడంలో కన్సల్టెన్సీల పాత్ర మొదలవుతోంది. రాష్ట్ర సర్వీస్ అధికారులతో పనులు చేయించడం కంటే బయటి వారితో పనిచేయించడం, తాము కోరుకున్న విధంగా నివేదికలు రూపొందించడం శాఖాధిపతులకు సులువుగా మారింది.కన్సల్టెంట్లు సబ్జెక్ట్ నిపుణుడు

అయితే ఫర్లేదు కానీ కొన్నేళ్లుగా కన్సల్టెన్సీల నియామకమే ఫార్సుగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి. స్టేట్ సర్వీస్ అధికారులకు క్షేత్ర స్థాయి అవసరాలు, వనరులు, ప్రాక్టికల్‌గా ఉండే ఇబ్బందులపై అవగాహన ఉన్నా వారి సేవల్ని వినియోగించుకోవడం లేదు. స్టేట్ సర్వీస్ అధికారుల నివేదికలను అంగీకరించడానికి ఆలిండియా సర్వీస్ అధికారుల అహం అడ్డుగా మారుతోంది. సరిగ్గా ఇదే బలహీనతను అడ్డం పెట్టుకుని ప్రభుత్వ విభాగాల్లో కన్సల్టెన్సీ చొరబాటు అధికం అయ్యింది.ఇక కన్సల్టెన్సీల నియామకంలో కమిషన్ల పర్వం ఉంటుందనే ఆరోపణలు కూడా లేకపోలేదు. ఈ మొత్తం వ్యవహారంలో సంబంధిత శాఖల మంత్రుల ప్రమేయం కూడా ఉండదు. శాఖాధిపతులు, కమిషనర్ల నిర్ణయం మీదే వీటి నియామకాలు జరిగిపోతాయి. కన్సల్టెంట్లపై పర్యవేక్షణ బాధ్యతలు ఎవరివనే విషయంలో జవాబుదారీతనం తీసుకోడానికి అధికారులు సుముఖంగా ఉండరు. ఆ క్షణానికి ప్రభుత్వ అధినేతను మెప్పించడం, మార్కులు కొట్టేయడంపైనే శాఖాధిపతులైన అధికారుల దృష్టి ఉంటుంది.

# షర్మిళ పొలిటికల్ రిటైర్మెంట్ బెటరా...

**విజయవాడ, డిసెంబర్ 24, పెన్ పవర్:** వైఎస్ షర్మిల ఏపీ రాజకీయాలకు వచ్చి తప్పు చేశారా? అన్న కామెంట్స్ కాంగ్రెస్ పార్టీ నుంచే వినపడుతున్నాయి. 2024 ఎన్నికలకు ముందు తెలంగాణ వైఎస్సార కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసిన అనంతరం ఆమె నేరుగా టీపీసీసీ చీఫ్ అయ్యారు. అయితే వైసీపీ అధినేత జగన్ కు చెక్ పెట్టడానికే ఆమెను అంత పెద్ద పదవిని అప్పగించారని భావించిన సీనియర్ నేతలు ఆమెకు సహకరించడం మానేశారు. ప్రజలు కూడా మొన్నటి ఎన్నికల్లో పట్టించుకోలేదు. ఫలితంగా ఒక్కటంటే ఒక్కసీటు కూడా గెలుచుకోలేకపోయింది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయగా పార్టీని బలోపేతం చేస్తారని భావించినా హైకమాండ్ అంచనాలు తప్పయ్యాయి. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు దాటుతున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ కోలుకోలేదన్న దానికి మొన్నటి ఎన్నికలే నిదర్శనమని చెప్పక తప్పదు. షర్మిల రాకతో ఒరిగిందేమీ లేదన్న అభిప్రాయానికి హైకమాండ్ వచ్చినట్లు తెలిసింది. దీంతో ఆమెను పార్టీ చీఫ్ పదవి నుంచి తప్పించాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. సామాజికవర్గం పరంగా కూడా పార్టీకి ఇబ్బంది కరంగా మారడంతో ఆమెను తప్పించి మరొకరికి ఈ పదవి అప్పగించాలన్న యోచనలో ఉన్నట్లు సమాచారం. వైఎస్ షర్మిల పనితీరుపైన కూడా సీనియర్ నేతల నుంచి కిందిస్థాయి క్యాడర్ వరకూ అసహనంతో ఉన్నట్లు ఢిల్లీ పెద్దలు గుర్తించారు. పార్టీ కార్యక్రమాలను చేపట్టినా ఎవరికీ సమా?చారం ఇవ్వకుండా అంతా సోలోగానే చేస్తున్నారని, కేవలం తన చుట్టూ ఉన్న కోటరీ నేతలతోనే ఆమె మాట్లాడి కార్యక్రమాలను రూపొందిస్తున్నారని పార్టీ హైకమాండ్ కు పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందడంతో షర్మిలకు పదవి కంటిన్యూ చేయడంపై పార్టీ అధినాయకత్వం పునరాలోచనలో పడిందంటున్నారు. అందుకే కార్యక్రమాలకు కూడా సీనియర్ నేతలు ఎవరూ హాజరు కావడం లేదంటున్నారు. వైఎస్ జగన్ పైన చేసే విమర్శలు కూటమి ప్రభుత్వంపై చేయకపోవడం కూడా వైఎస్ షర్మిలకు మైనస్ అని, బీజేపీతో పొత్తుతో ఉన్న చంద్రబాబు సర్కార్ పట్ల షర్మిల కొంత సానుకూల ధోరణిని కొనసాగించడం పార్టీకి దీర్ఘకాలంలో నష్టమని కొందరు హైకమాండ్ పెద్దలకు సూచించినట్లు తెలిసింది. దీంతో ఆమెను ఆ ప్లేస్ నుంచి తప్పించి కొత్త వారిని ఎంపిక చేయాలన్న ఉద్దేశ్యంతో ఉన్నట్లు ఢిల్లీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. అయితే ఎవరిని ఎంపిక చేయాలన్న దానిపై మాత్రం ఇంకా స్పష్టత రాకపోవడంతో ఇకొంత కాలం వెయిట్ చేసి కొత్త పీసీసీ చీఫ్ నేతను ఎంపిక చేస్తారంటున్నారు.మరోవైపు ఇండి కూటమి వైపు జగన్ చూ?డాలన్నా ఆ ప్లేస్ లో షర్మిల ఉండకూడదన్న అభిప్రాయం ఎక్కువ మందిలో వ్యక్తమవుతుందని తెలిసింది. చంద్రబాబు ఎటూ బీజేపీని వదిలి బయటకు రారు. ఈ నేపథ్యంలో ఏపీలో కనీస స్థానాలను కైవసం చేసుకోవాలంటే జగన్ ను మంచి



చేసుకోవడం మంచిదన్నఅభిప్రాయంలోనూ కాంగ్రెస్ అధినాయకత్వం ఉంది. షర్మిలను తప్పించి ఆ పదవిలో జగన్ కు కొంత సానుకూలమైన ఉన్న నేతను పెడితే కొంత వరకూ తమ దారికి తెచ్చుకోవచ్చన్నఅభిప్రాయం కూడా ఉంది. జగన్ కుటుంబంలో విభేదాలు తారా స్థాయికి చేరడంతో పాటు అవి ఆస్తి తగాదాలు కావడంతో అన్నా చెల్లెల్లు భవిష్యత్ లో ఒక్కటి కావడం కష్టమేనని, అందుకే మరో నేతకు పగ్గాలు అప్పగిస్తే ఇటు జగన్ తో సఖ్యతను కొనసాగించి వచ్చే ఎన్నికల నాటికి జగన్ పార్టీతో పొత్తుకు అవకాశం కల్పించేలా హైకమాండ్ అడుగులు వేస్తుందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నసమయంలో ఆయనకు అత్యంత సన్నిహతులైన కాంగ్రెస్ నేతల పేర్లను అదినాయకత్వం పరిశీలిస్తుందని చెబుతున్నారు. అదే జరిగితే ఈసారి కాపు సామాజికవర్గానికి పీసీసీ చీప్ పదవి దక్కే అవకాశాలున్నాయన్న లెక్కలు వినపడుతున్నాయి. ఇప్పటి వరకూ బీసీ, ఎస్సీ,బ్రాహ్మణ, రెడ్డి సామాజికవర్గాలకు మాత్రమే పీసీసీ చీఫ్ పదవి అప్పగించారు.తొలి ఏడాది రఘువీరారెడ్డి, తర్వాత సాకే శైలజానాథ్, తర్వాత గిడుగు రుద్రరాజు అనంతరం వైఎస్ షర్మిలను నియమించారు. ఈసారి కాపు సామాజికవర్గానికి ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో ఉన్నట్లు తెలిసింది. కాపుల్లో సీనియర్ నేతలకు పీసీసీ చీఫ్ పదవి అప్పగిస్తే ఆ ఓటుబ్యాంకు కోసమైనా జగన్ పొత్తుకు ముందుకు వచ్చే అవకాశముందని కూడా హస్తం పార్టీ ఎత్తుగడగా వినిపిస్తుంది. అయితే కాపు సామాజికవర్గంలో అంత బలమైన నేత ఉభయ గోదావరి జిల్లా నుంచే ఎంపిక చేయాలన్న ఉద్దేశ్యంతో కూడకా ఉంది. ఈ పరిస్థితుల్లో వై?ఎస్ షర్మిలకు త్వరలోనే పదవీ గండం తప్పదన్న కామెంట్స్ సొంత పార్టీ నుంచి వినిపిస్తున్నాయి. వైఎస్ షర్మిలకు అవసరమైతే? ఏఐసీసీలో ఒక పదవి అప్పగించి పీసీసీ చీఫ్ పదవి నుంచి తప్పించాలన్న యోచనలో కూడా నాయకత్వం ఉన్నట్లు సమాచారం. మొత్తం మీద వైఎస్ షర్మిల సోదరుడిపై పోరాటంలో విఫలం కావడంతో ఆమెను తప్పించాలన్న నిర్ణయానికి కాంగ్రెస్ ఢిల్లీ నాయకత్వం ఒక నిర్ణయానికి వచ్చిందంటున్నారు. మరి ఏం జరుగుతుందోచూడాలి.

# కడపలో కుర్చీలాట




**కడప, డిసెంబర్ 24, పెన్ పవర్:** కడప మున్సిపల్ కార్పొరేషన్ సర్వ సభ్య సమావేశంలో మళ్లీ కుర్చీ కోసం రసాభాస జరిగింది. టీడీపీ ఎమ్మెల్యే మాధవీ రెడ్డి ప్రొటోకాల్ పాటించడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప మున్సిపల్ కార్పొరేషన్ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే మాధవీరెడ్డికి వేదికపై మరోసారి కుర్చీ వేయలేదు. ఈ విషయంపై వైసీపీ మేయర్‌ను ఎమ్మెల్యే నిలదీయడంతో కార్పొరేషన్ సమావేశం రసాభాసగా మారింది. తనకు కుర్చీ వేసేంత వరకు నిలబడే ఉంటానని ఎమ్మెల్యే మాధవీ రెడ్డి కడప మేయర్ పోడియం వద్ద నిరసన తెలిపారు. మహిళలను అవమానిస్తే మీ పార్టీ అధినేతకు సంతోషం కలుగుతుందా అని ఎమ్మె?ల్యే ప్రశ్నించారు.మేయర్ సీటు పక్కన తనకు కుర్చీ వేయాలని ఎమ్మెల్యే మాధవీ రెడ్డి ఆందోళనకు దిగడంతో కార్పొరేషన్ సమావేశం రణరంగంగా మారింది. సమావేశాన్ని మధ్యాహ్నానికి వాయిదా వేసినా పరిస్థితి కుదుటపడకపోవడంతో.... వైసీపీ సభ్యులు బాయికాట్ చేశారు. అనంతరం మేయర్ సురేష్ బాబు బయటకు వెళ్లిపోయారు. దీంతో ఉదయం నుంచి సీటు జరిగిన ఫైట్ ముగిసింది. అంతకు ముందు టీడీపీ-వైసీపీ కార్పొరేటర్ల ఘర్షణతో కార్పొరేషన్‌లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయిసమావేశం అనంతరం ఎమ్మెల్యే మాధవీ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కడప కార్పొరేషన్ నేటి సమావేశంచరిత్రలో నిలిచిపోతుందన్నారు. అజెండాపై చర్చ జరపకుండానే బిల్లులు ఆమోదించారని మండిపడ్డారు. ఈ సమావేశంతో ప్రజాధనం దుర్వినియోగం చేశారన్నారు. మేయర్ ఓ నియంతలా వ్యవహరిస్తు?న్నారని ఆరోపించారు. మహిళ ఎమ్మెల్యే అంటే గౌరవం లేదని, కడప కార్పొరేషన్ రాయించుకున్నట్ల వ్యవహారిస్తున్నారన్నారు. సమావేశంలో వైసీపీ కార్పొరేటర్లు హంగామా చేశారన్నారు. కొందరు కార్పొరేటర్లు టీడీపీలో చేరారని జీర్ణించుకోలేక కుర్చీ డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. కార్పొరేషన్ లో కనీసం వీధి కుక్కలను కూడా అరికట్టలేని పరిస్థితి ఉందన్నారుఎమ్మెల్యే మాధవీరెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని కడప మేయర్ సురేష్ బాబు ఆరోపించారు. కడప మునిసిపల్ కార్పొరేషన్ సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే గలాటా చేశారన్నారు. తనకు కుర్చీ వేయలేదని ఎమ్మెల్యే సమావేశాన్ని అడ్డుకున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే దౌర్జన్యానికి పాల్పడి సమావేశ అజెండా పేపర్లను చించివేశారన్నారు. ఎమ్మెల్యేకు ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి లేదన్నారు. మిగిలిన కార్పొరేషన్లలో ఎమ్మెల్యేలు, మంత్రులు ఎక్కడ కూర్చుంటున్నారో చెప్పాలన్నారు. మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచారని గౌరవిస్తే తన ఇంటిపైనే చెత్త వేయించారని ఆరోపించారు.వందలాది మంది కార్యకర్తలతో కార్పొరేషన్ పై దండయాత్ర చేశారని మేయర్ విమర్శించారు. కార్పొరేటర్లపై నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే, ఫిరాయింపు కార్పొరేటర్లను సస్పెండ్ చేసినా సమావేశం నుంచి బయటకు వెళ్లలేదన్నారు.నవంబర్ 7న జరిగిన కడప కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో కూడా కుర్చీ వివాదం నెలకొంది. ఈ సమావేశంలో మేయర్ పక్కన తనకు కుర్చీ వేయలేదని ఎమ్మెల్యే మాధవీ రెడ్డి మండిపడ్డారు. మేయర్ ఛాంబర్‌లో ఇద్దరు టీడీపీ ఎమ్మెల్యేలకు కుర్చీలు తీసేశారని, ప్రొటోకాల్ పాటించాలని ఎమ్మెల్యే ఆరోపించారు. దీంతో కుర్చీల వివాదం నెలకొంది.

## రేషన్ బియ్యం స్మగ్లింగ్ చేస్తుంది ఎవరు




**కాకినాడ, డిసెంబర్ 24,పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో కొన్ని రోజులుగా రేషన్ బియ్యం స్మగ్లింగ్ పై పెద్దయెత్తు చర్చ జరుగుతుంది. ఇంతకీ ఈ రేషన్ స్మగ్లింగ్ ఎలా జరుగుతుంది? ఎవరు చేస్తున్నారు? అన్నదానిపై అందరికీ అనుమానాలున్నాయి. కొన్నేళ్ల నుంచి ఈ తంతు జరుగుతుంది. చెప్పాలంటే గత ఐదేళ్ల నుంచి మాత్రమే కాదు.. కొన్ని దశాబ్దాల నుంచి కూడా ఈరేషన్ బియ్యం అక్రమంగా విదేశాలకు రవాణా అవుతున్నట్లు చెబుతున్నారు. కొన్ని వేల కోట్ల రూపాయల విలువైన రేషన్ బియ్యం ఏపీలోని వివిధ పోర్టుల నుంచి విదేశాలకు ఎగుమతి అయిందన్నది వాస్తవం. కేవలం ఏపీ నుంచి మాత్రమే కాదు ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఈ బియ్యం ఇక్కడకు తీసుకు వచ్చి విదేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు అధికారుల తనిఖీల్లో కనుగొన్నారు.పేదలు పట్టెడన్నం తిన్నాలన్న ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ బియ్యాన్ని నిరుపేదలకు అందిస్తున్నారు. రేషన్ దుకాణాల నుంచి తెలుపు రంగు కార్డు ఉన్న వారికి మాత్రమే రేషన్ బియ్యం అందిస్తారు. రాష్ట్రంలో 1.47 లక్షల మంది వరకూ రేషన్ కార్డుదారులున్నారు. వీరందరిలో కొత్తలో రేషన్ బియ్యం తాము ఇంట్లో వినియోగించుకోవడానికి తీసుకునే వారు. కానీ రాను రాను కొనుగోలు శక్తి పెరగడంతో పాటు రేషన్ బియ్యం నాసిరకమైనవిగా భావించడంతో దానిని తీసుకోవడం వృధా అన్న అభిప్రాయానికి వచ్చారు. కొందరు మాత్రంఇప్పటికీ రేషన్ బియ్యాన్ని తీసుకుంటున్నా స్వల్ప సంఖ్యలోనే అన్నది కాదనలేని వాస్తవం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు కేవలం పేదలకు ఉచిత బియ్యం కోసం సంవత్సరానికి సగటున ఏడాదికి 16 వేల కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తున్నాయి.ప్రస్తుతం దాదాపు 10 వేల కోట్లు కేంద్రానికి, 6 వేల కోట్లు రాష్ట్రానికి ఉచిత బియ్యం కోసం వ్యయం అవుతుందన్నది వాస్తవం. గడచిన 5 సంవత్సరాలలో రమారమి మొత్తం 80 వేల కోట్లు ఖర్చు అయితే కేంద్ర ప్రభుత్వం 50 వేల కోట్లు మరియు రాష్ట్ర ప్రభుత్వానికి 30 వేల కోట్లు ఖర్చు అయిందని లెక్కలు చెబుతున్నాయి.కిలో బియ్యం 43.50 రూపాయలు ఖర్చు పెట్టి సివిల్ సప్లైస్ ద్వారా పేదలకు బియ్యం రెండు రూపాయలకే ఇస్తుంటే అందులో తక్కువ మంది తీసుకుంటున్నార. మిగిలిన బియ్యం రాష్ట్రంలోని మొత్తం కోటి 47లక్షల రేషన్ కార్డు దారుల్లో మూడో వంతు మంది కూడా ఆహారంగా వాడటం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. రేషన్ దుకాణాల్లో మిగిలిపోయిన బియ్యాన్ని స్మగ్లర్లు అధిక ధరకు కొనుగోలు చేస్తున్నారన్నది అంతే వాస్తవం.రేషన్ దుకాణాల నుంచి కిలో పది రూపాయల లెక్కన కొని వియాత్నం వంటి దేశాలకు 70 రూపాయలకు విక్రయిస్తున్నారు. ప్రత్యేకంగా కోస్తా, ఉభయగోదావరి, రాయలసీమ ప్రాంతానికి చెందిన నలుగురైదుగురు వ్యాపారుల చేతుల్లోనే ఈ దందా సాగుతున్నట్లు ప్రభుత్వ ప్రాథమిక దర్యాప్తులో వెల్లడయిందని సమాచారం.2019 - 24 మధ్య కాలంలో పేదలకు అందాల్సిన 80 వేల కోట్ల రూపాయల ఉచిత బియ్యంలో ఎక్కువ భాగం విదేశాలకు ఎగుమతి అయింది. ఇందుకు కాకినాడ పోర్టు అడ్డాగా మారింది. ఇక కరోనా వంటి సమయంలో కేంద్ర ప్రభుత్వం పేదలకు ఆకలి తీర్చాలని రెట్టింపు బియ్యం ఇస్తే దానిని కూడా విదేశాలకు తరలించారంటున్నారు. ఒక్క విశాఖ పోర్టు నుంచే పన్నెండు వేల కోట్ల రూపాయల విలువైన రేషన్ బియ్యం 70 వేల మెట్రిక్ టన్నుల ఎగుమతి అయిందని సాక్షాత్తూ నాదెండ్ల మనోహర్ తెలిపారు. మరి ఈ దశాబ్దాల కాలంలో ఎంత బియ్యం దారిమళ్లిదన్నది ఊహాకందనివిషయం. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ నిజానిజాలను వెలుగులోకి తెచ్చిస్మగ్లర్లను జైల్లో పెట్టాలని జనం కోరుకుంటున్నారు. మరో వైపు మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబం కూ?డా రేషన్ బియ్యం మాయం చేసిన కేసుల్లో చిక్కుకోవడంపై అనేక అనుమానాలు కలుగుతున్నాయి.

## 3రోజుల నుంచి ఒకే చోట భూకంపమా...

**ఒంగోలు, డిసెంబర్ 24, (పెన్ పవర్:** ప్రకాశం జిల్లాలో వరసగా భూమి కంపిస్తుం ది. మూడు రోజుల పాటు వరసగా భూప్రకంపనలు రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. సోమవారం కూడా భూ ప్రకంపనలు కనిపించాయి. ముండ్లమూరు మండలంలో ఈరోజు ఉదయం 10.24 గంటలకు భూమి కంపించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దీంతో ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. భయంతో బయటే చాలా సేపు వరకూ వేచి ఉన్నారు. అలాగే ఇళ్లలో వస్తువులు కూడా కిందపడిపోవడంతో ప్రజలు ఇలా వరసగా భూమి కంపించడంపై చర్చించుకుంటున్నారు. మూడు రోజుల నుంచి భూప్రకపంనలు ఆందోళనలకు గురి చేస్తున్నాయి. శని, ఆది, సోమవారాలు ప్రకాశం జిల్లాలో భూప్రకంపనలు అలజడి రేపాయి. వరసగా మూడు రోజుల పాటు భూమి కంపించడానికి కారణాలపై అధికారులను అడిగే ప్రయత్నాన్ని అక్కడి వారు తెలుసుకుంటున్నారు. ప్రకాశం జిల్లాలోని కురిచేడు, ముండ్లమూరు, తాళ్లూరు మండలంలోని పలు గ్రామాల్లో భూమి కంపించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా భూమి కంపించడంతో ఇక్కడ ఉండటం శ్రేయస్కరమేనా? అన్న అనుమానాలు జనంలో కలుగుతున్నాయి. అయితే ఇవి భూమి లోపల జరిగే మార్పుల కారణంగానే స్వల్ప కదిలికలు వస్తుంటాయని, ఇది భూకంపం కాదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రజలు ఎవరూ ఆందోలన చెందాల్సిన అవసరం లేదని, తమ దైనందిన కార్యక్రమాలను చేసుకోవచ్చని అధికారులు సూచిస్తున్నారు. సాధారణంగా భూమిలో జరిగే మార్పుల కారణంగానే ఈ రకమైన ప్రకంపనలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. దీనికి పెద్దగా ఆలోచించి భయాందోళనలకు గురవ్వాల్సిన అవసరం లేదని అధికారులు ప్రజలకు భరోసా ఇస్తున్నారు.

## మావోయిస్టు కీలక నేత అరెస్టు

### రాయ్ పూర్

**పెన్ పవర్:** చత్తీస్ ఘడ్ రాష్ట్రం కాంకేర్ జిల్లాలో మావోయిస్టు అగ్రనేత ప్రభాకర్ రావుఏబలమూరి నారాయణరావు అరెస్ట్ అయ్యాడు. చతిస్గడ్ లో 25 లక్షల రివార్డు ఉన్న మావోయిస్టు కీలక నేత ప్రభాకర్ రావు. సిపిఐ మావోయిస్టు పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నాడు. కాంకేర్ జిల్లా అంతాఘడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభాకర్ రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 57 ఏళ్ల ప్రభాకర్ రావు మావోయిస్టు అగ్రనేతలకు అత్యంత సన్నిహితుడు ప్రభాకర్ రావు. పార్టీకి ఆయుధాలు సహా ఇతర సామాగ్రి సరఫరా చేయడంలో కీలక పాత్ర పోషిస్తుండని పోలీసులు వెల్లడిస్తున్నారు. ప్రభాకర్ రావు స్వగ్రామం తెలంగాణలోని జగిత్యాల జిల్లా బీర్పూర్. గత 40 ఏళ్లుగా మావోయిస్టు పార్టీలో చురుకుగా కొనసాగుతున్నాడు. మావోయిస్టు అగ్రనేత గణపతికి ప్రభాకర్ రావు దగ్గర బంధువు కాగా ప్రభాకర్ రావు 150 కు పైగా మావోయిస్టు ఘటనల్లో పాల్గొన్నట్లు తెలుస్తోంది. ప్రభాకర్ రావు భార్య రాజేకాంగే కూడా రావుఘాట్ ఏరియా కమిటీ డివిసి సభ్యురాలుగా కొనసాగుతోంది

# అండర్ 19 టీ20 ప్రపంచకప్.. భారత జట్టులో ముగ్గురు తెలుగు అమ్మాయిలు





**హైదరాబాద్ పెన్ పవర్:** వచ్చే ఏడాది మలేషియా వేదికగా జరగనున్న మహిళల అండర్ 19 టీ20 ప్రపంచకప్ కు బీసీసీఐ భారత జట్టును ప్రకటించింది. నిక్కీ ప్రసాద్ సారథ్యంలో 15 మంది సభ్యులతో కూడిన జట్టును మంగళవారం వెల్లడించింది. నిక్కీ ప్రసాద్‌కు డిప్యూటీగా సానికా చల్కేను సెలక్షన్ కమిటీ ఎంపిక చేసింది. ఈ జట్టులో తెలుగు రాష్ట్రాలకు చెందిన ముగ్గురు అమ్మాయిలకు చోటు దక్కడం గమనార్హం. హైదరాబాద్‌కు చెందిన గొంగడి త్రిష, కేసరి ధృతితో పాటు విశాఖపట్టణానికి చెందిన షబ్నమ్ అండర్ 19 ప్రపంచకప్ భారత జట్టులో చోటు దక్కించుకున్నారు. ఇటీవల జరిగిన మహిళల అండర్ 19 ఆసియా కప్ టోర్నీలో భద్రాచలం(తెలంగాణ) బిడ్డ గొంగడి త్రిష స్టార్‌గా నిలిచింది. 19 ఏళ్ల త్రిష ఈ టోర్నీలో టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఐదు ఇన్నింగ్స్‌లలో 53 సగటుతో, 120.45 స్ట్రైక్ రేట్‌తో 159 పరుగులు చేసింది. బంగ్లాదేశ్ మహిళలతో జరిగిన ఫైనల్లోనూ త్రిష(52) హాఫ్ సెంచరీ చేసింది.

భారత %ఖ%19 జట్టు: నికి ప్రసాద్ (కెప్టెన్), సానికా చాల్కే (వైస్ కెప్టెన్), గొంగడి త్రిష, కమలిని (వికెట్ కీపర్), భావికా అహిరే (వికెట్ కీపర్), ఈశ్వరి అవసరే, మిథిలా వినోద్, జోషిత, సోనమ్ యాదవ్, పరుణికా సిసోడియా, కేసరి ధృతి, ఆయుషి శుక్లా, ఆనందిత కిషోర్, షబ్నం, వైష్ణవి.

ఈ టోర్నమెంట్ వచ్చే ఏడాది జనవరి 18 నుండి ఫిబ్రవరి 2 వరకు మలేషియాలో జరగనుంది. మొత్తం 16 జట్లు ఈ టోర్నీలో పాల్గొంటున్నాయి. వీటిని నాలుగు గ్రూపులుగా విభజించారు. ప్రతి గ్రూప్ నుండి మూడు జట్లు సూపర్ సిక్స్ రౌండ్‌కు అర్హత సాధిస్తాయి.క్వాలిఫై అయిన 12 జట్లను సూపర్ సిక్స్ రౌండ్‌లో ఆరు చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు. ఈ దశలో సాధించిన విజ్యల ఆధారంగా ఒక్కో గ్రూప్ నుంచి మొదటి రెండు జట్లు సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి.

డిఫెండింగ్ ఛాంపియన్ భారత్, ఆతిథ్య మలేషియా, వెస్టిండీస్, శ్రీలంక జట్లు గ్రూప్ ఏలో ఉన్నాయి. కౌలాలంపూర్‌లోని బయుమాస్ ఓవల్‌లో భారత జట్టు తమ మ్యాచ్‌లను ఆడనుంది.

# బూమ్.. బూమ్.. భయం: ఆస్ట్రేలియా ఆటగాళ్లకు బుమ్రాపై పాఠాలు




**హైదరాబాద్ పెన్ పవర్:** బాక్సింగ్ డే టెస్టుకు కౌంట్ డౌన్ మొదలైంది. ఈ నెల 26 నుంచి భారత్–ఆస్ట్రేలియా మధ్య మెల్‌బోర్న్ వేదికగా బాక్సింగ్ డే టెస్టు మొదలు కానుంది. ఐదు మ్యాచ్ ల టెస్టుల సిరీస్‌లో ప్రస్తుతం రెండు జట్లు చెరో మ్యాచ్‌లో నెగ్గగా.. మరో టెస్ట్ డ్రాగా ముగిసింది. దాంతో, నాలుగో టెస్ట్ ఇరు జట్లకు చావో.. రేవో లాంటిది.

ఈ క్రమంలో భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రాను ఎలా ఎదుర్కోవాలనే దానిపై ఆసీస్ మాజీ క్రికెటర్ సైమన్ కటిచ్.. ఆ జట్టు ఆటగాళ్లకు కీలక సూచనలు చేశారు. మ్యాచ్ లో బుమ్రా ఆధిపత్యాన్ని తగ్గించడం సాధ్యం కాదన్న సైమన్ కటిచ్.. భారత పేసర్ పై ఎదురుదాడికి దిగకపోవటమే మంచిదని ఆ జట్టు బ్యాటర్లకు పాఠాలు బోధించారు.

**దూకుడు వద్దు.. అదొక్కటే మార్గం**

బుమ్రా బౌలింగ్ లో బౌండరీల కోసం ప్రయత్నించొద్దని కటిచ్.. ఆసీస్ ఆటగాళ్లకు సూచించారు. బదులుగా సింగిల్స్, డబుల్స్ తీస్తూ స్కోరుబోర్డును ముందుకు కదిలించడంపై దృష్టి పెట్టాలని అన్నారు. అక్కడే బుమ్రా మానసిక స్థైర్యం దెబ్బతిని లయ తప్పుతాడని చెప్పుకొచ్చాడు. ఒకవేళ పరుగులు చేయడం కష్టమనిపిస్తే.. డిఫెన్సివ్ కు ప్రాధాన్యమివ్వమని నొక్కి చెప్పారు.

**బుమ్రాకు భయపడేవాడిని కాదు..**

అంతకుముందు చివరి రెండు టెస్టులకు మెక్‌స్వీనే స్థానంలో జట్టులోకి వచ్చిన 19 ఏళ్ల యువ బ్యాటర్ సామ్ కొంటాస్.. బుమ్రాను ఎదుర్కోవడానికి తన వద్ద ప్రత్యేక వ్యూహాలు ఉన్నట్లు వెల్లడించాడు. కానీ, అవేంటనేది బయటకు చెప్పనని మాట దాటేశాడు. బుమ్రాతో ఆసక్తికర సమరం కోసం తాను ఎదురుచూస్తున్నట్లు చెప్పుకొచ్చాడు.

# నా కుమార్తెను క్రికెటర్‌ని చేసుంటే బాగుండేది: మను భాకర్ తండ్రి




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశ అత్యున్నత క్రీడా పురస్కారం ఖేల్ రత్న అవార్డుల నామినేషన్లలో రాజకీయ జోక్యం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ఏడాది జరిగిన పారిస్ ఒలింపిక్స్‌లో షూటింగ్ విభాగంలో రెండు కాంస్య పతకాలను సాధించి దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టిన భారత షూటర్ మను భాకర్‌కు ఖేల్ రత్న నామినేషన్లలో చోటు దక్కకపోవడం తీవ్ర చర్చనీయాంశం అవుతోంది. తాజాగా, ఈ వివాదంపై స్పందించిన మను భాకర్ తండ్రి రామ్ కిషన్ భాకర్ తన కుమార్తెను క్రికెటర్ చేసుంటే బాగుండేదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. “ఆమె(మను భాకర్)ను షూటింగ్ క్రీడలో ఉంచినందుకు నేను చింతిస్తున్నా.. బదులుగా నేను ఆమెను క్రికెటర్‌ని చేసి ఉండాల్సింది. అప్పుడు ఆమెకు అవార్డులతో పాటు ప్రశంసలు దక్కేవి. నా కూతురు ఒకే ఎడిషన్‌లో రెండు ఒలింపిక్ పతకాలు గెలుచుకుంది. దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టింది. నా బిడ్డ దేశం కోసం ఇంకా ఏమి చేయాలని మీరు ఆశిస్తున్నారు..?” అని అను భాకర్ తండ్రి ఓ జాతీయ టైమ్స్ ఛానెల్‌తో మాట్లాడారు.

**దరఖాస్తు చేసుకోలేదు..**

అయితే ఈ వివాదంలో ప్రభుత్వం వాదన మరోలా ఉంది. ఖేల్ రత్న అవార్డు కోసం మను భాకర్ దరఖాస్తు చేసుకోలేదని అధికారిక వర్గాలు చెప్తున్నాయి. దీనిని రామ్ కిషన్ భాకర్ ఖండించారు. ఆమె పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు.

సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ వి రామసుబ్రమణ్ నేతృత్వంలోని 12 మంది సభ్యుల బృందం.. భారత షూటర్ మను భాకర్ పేరును ప్రతిష్టాత్మక అవార్డుకు సిఫారసు చేయలేదు.అయితే, వివాదాస్పదమైన నేపథ్యంలో కేంద్రం తన కార్యనిర్వాహక అధికారాలను ఉపయోగించి ఆమె పేరును దేశ అత్యున్నత క్రీడా గౌరవానికి నామినేట్ చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

“ప్రస్తుతం నామినీల తుది జాబితా లేదు. క్రీడా మంత్రి మన్సుఖ్ మాండవియా ఒకట్రెండు రోజుల్లో సిఫారసులపై నిర్ణయం తీసుకుంటారు. ఆమె పేరు తుది జాబితాలో ఉంటుంది” అని మంత్రిత్వ శాఖ వర్గాలు పిటిఐకి తెలిపాయి.

## గ్లామ్ బాంబ్ విసిరిన పూల కియారా



# అనసూయ.. చీరలో హంసలాంటి అందం..



## హెబ్బా పటేల్ చీరలోకి జారిపోయింది



తెలుగు టెలివిజన్ ప్రపంచంలో తనదైన శైలితో ప్రేక్షకులను ఆకర్షించిన అనసూయ భరద్వాజ్, తన గ్లామర్‌తో పాటు సాంప్రదాయ లుక్స్‌లోనూ అందాన్ని హైలెట్ చేస్తూ నిత్యం ట్రెండ్ సెట్ చేస్తుంది. తాజాగా షేర్ చేసిన శారీ ఫోటోస్ లో ఆమె ఫ్యాషన్ సెన్స్‌ను మరింతగా ఎలివేట్ చేశాయి. పట్టు చీరలో పింక్ బ్లౌజ్, వెండి నెక్లెస్, సంప్రదాయ ఆభరణాలతో ఆమె మరింత అందంగా మెరిసింది.అనసూయ ధరించిన శారీలోని ప్రతీ ఎలిమెంట్ ఆమె వ్యక్తిత్వాన్ని హైలైట్ చేసింది. ఆమె హెయిర్‌స్టైల్‌తో పాటు మేకప్ సింపుల్‌గా ఉండటం వల్ల లుక్ మరింత క్లాసీగా కనిపించింది. ముఖ్యంగా ఆమె ధరించిన బ్లౌజ్ డిజైన్ వినూత్నంగా ఉండటం విశేషం. ఈ ఫోటోలకు అనసూయ ఇచ్చిన క్యాప్షన్ “హంస అందం” అంటూ తన అభిమానులను విశేషంగా ఆకర్షించింది.అనసూయ కెరీర్ గురించి మాట్లాడితే, టెలివిజన్ షోస్ నుంచి సినిమాల వరకు తనదైన గుర్తింపు సంపాదించింది. పుష్పలో దక్షాయణి పాత్రతోనే కాకుండా అనేక చిత్రాల్లో ఆమె చేసిన క్యారెక్టర్స్ ఆడియన్స్‌ను మెప్పించాయి. ప్రస్తుతానికి అనసూయ పలు క్రేజీ ప్రాజెక్టులలో భాగస్వామ్యమై ఉంది. ముఖ్యంగా పుష్ప 2లో ఆమె కనిపించింది కొన్ని సీన్స్ లోనే అయినప్పటికీ ఎంతగానో ఆకట్టుకుంది. ఇలాంటి రోల్స్ లో కూడా అనసూయకి పోటీ ఎవరు రారేమో అని చెప్పవచ్చు.ఈ ఫోటోలను చూసిన నెటిజన్లు అనసూయ ఫ్యాషన్ సెన్స్‌ను కొనియాడుతూ కామెంట్స్ చేస్తున్నారు. ఆమె ఎప్పటికప్పుడు తన ఫ్యాషన్ ట్రెండ్‌లతో అభిమానులను ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుండటం ఆమె ప్రత్యేకత. ఆమె తన ఫోటోషూట్‌ల ద్వారా యువతకు ఫ్యాషన్ స్ఫూర్తిగా నిలుస్తూ, మరింత ప్రశంసలు అందుకుంటోంది. ఇక ప్రస్తుతం కూడా అనసూయ పలు బిన్నమైన సినిమాలతో బిజీగా మారింది. అలాగే తమిళ్ హిందీ భాషల్లో కూడా ఆమె అవకాశాలు వస్తున్నట్లు టాక్.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com